102339

కావలెను
వెంకట్‌రావు మెమోరియల్ మిడిల్ స్కూల్ గాంధీనగర్ (హైదరాబాద్) హైస్కూల్ నందు బాధ్యతతో ఉద్యోగము నిర్వర్తించుటకు గ్రేడ్ గ్రాడ్యుయేట్ మెట్రిక్ థ్రైడ్ లేక ఇంటర్ థ్రైడ్ ఉపాధ్యాయులు 27 మే 1963 లోగా దరఖాస్తులు పంపుకొనగలరు. ఇంటర్వ్యూ 2 జూన్ 63 న తీసుకొనబడును. అవాటికి తమ తమ సర్టిఫికేట్లతో హాజరుకావలసినదిగా ప్రకటించుచున్నాము. స్టాంప్ దాన్లు గూడ పంపుకొనవచ్చును.
1. ప్రధానోపాధ్యాయులు. - అర్హత B. A. P. E. D. సమానము 5 సం॥ అనుభవం స్టాంప్ దాన్లు కూడ పంపవచ్చు.
2. మెట్రిక్ థ్రైడ్. - 5 ఖాళీలు మాత్రమే.
3. ఫిజికల్ ఇన్ స్ట్రక్టర్ - 1 మాత్రమే.
18-5-63. Sd/ ఇందర్ సింగ్, కార్యదర్శి.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

రవీంద్ర కె. జి., ప్రైమరి స్కూల్, వనపర్తి
(ఇంగ్లీషు మీడియం)
ఒక ప్రధానోపాధ్యాయునికు రు. 180-375 స్కేలులో, యిద్దరు అసిస్టెంట్లు రు. 130-250 స్కేలులో కావలయును. డి. ఏ. అదనము. ప్రధానోపాధ్యాయునకు ప్రత్యేక అలవెన్సు రు. 30/- పి. టి. శిక్షణపొందిన మహిళలకు, రిటైర్డు టీచర్లకు ప్రిఫరెన్సు ఇవ్వబడును. అనుభవముగల వారికి హెచ్చు వేతనము నియమింపబడును. 31 మే 1963 లోగా మీ దరఖాస్తులను అన్ని వివరాలతో కార్యదర్శి రవీంద్ర ఎజుకేషన్ కమిటీ-వనపర్తి జిల్లా మహబూబ్‌నగర్‌కు అందించ.

సంపుటి 16 సంచిక 131 * హైదరాబాద్ 19-5-1963 ఆదివారము * 6 పేజీలు 10 నయాపైసలు

జపాన్ వరి సేద్యంవల్ల బియ్యం ఉత్పత్తి హెచ్చింపు

తిరిగి బలిద్వీపంలోని ఉగుంగ్ అగ్నిపర్వతం ప్రేలుడు

ఒకగ్రామం ధ్వంసమైన చాలా మంది ప్రజ మరణించినటుల వర్తమానం

డెన్‌పసార్, మే 18

బలిద్వీపంలోని ఉగుంగ్ అగ్నిపర్వతం తిరిగిప్రేలి చాలా మంది మరణించారు. 10 వేల అడుగుల ఎత్తు ఈ అగ్నిపర్వతం గత మార్చిలో రగుల్కొని లావాను, రాళ్ళను, బూడిదను వెడలగ్రక్కి చాలా భీతత్వాన్ని కల్పించింది. ఇప్పుడు 15 వందల మంది బలిద్వీపవాసులు మరణించారు. గతబుధవారం గూడా ఆరు గంటలపాటు ఈ అగ్నిపర్వతం ప్రేలినది. ఈ ప్రేలుడువల్ల సాకాలువే గ్రామం ధ్వంసమై చాలా మంది చనిపోయారని తెలుస్తున్నది. బలిద్వీప ప్రధాన నగరం డెన్‌పసార్, ఇండోనీషియా అధికారులు ఈ పర్వత ప్రాంతభాగంలో ఉంటున్న ప్రజలు ఆ ప్రదేశాల ఖాళీచేసి ప్రధాన నగరం డెన్‌పసార్ వైపు వెళ్ళిపోవాలని హెచ్చరిక చేశారు. ఈ పర్వతం వెలిగక్కుతున్న బూడిద తూర్పు జావాలోని రేవుపట్టణం సురబాయాకువచ్చి పడుచున్నదట. ప్రేలుడును కనిపెట్టడానికి పర్వతచుట్టూ పరిశోధనాశాల ఈ పర్వతం ప్రేలుడు అదురుపాటుప ధ్వంసమైనది. ఈ పర్వతం ప్రేలుడు ధ్వనులు 50 మైళ్ళవరకువినవచ్చాయి. రాత్రిపూట పొగతోపాటు ఈ పర్వతం వెలిగక్కే అగ్నిని గూడా అల్లుర్ నుండి చూడవచ్చును.

లావోస్‌లో విషమ పరిస్థితి

మంత్రి దినేశ్‌సింగ్ వెళ్లడి

న్యూఢిల్లీ, మే 18

కమ్యూనిస్టు అనుకూలురైన పథేట్ లావోస్‌దళాలు జార్స్‌మైదానములో తిరిగి తటస్థవర్గం దళాలపై దాడిజరిపినందువల్ల లావోస్‌లో పరిస్థితి విషమంగాఉందని భారత విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేశ్ సింగ్ వర్ణించారు.

ఫ్లాష్ పబ్లికేషన్సు కేసు

6వ నగర మేజిస్ట్రేట్‌చే నిందితుల స్టేట్‌మెంట్ల రికార్డు

హైదరాబాదు, మే 18

ఫ్లాష్‌పబ్లికేషన్స్ కేసులోని నిందితులుగా పేర్కొనబడ్డ శ్రీయుతులు ఇ. వి. సద్భక్తభాజన్, అబ్దుల్ మెహాయుద్దీన్, వెంకటయ్య ప్రభృతులపై నగర 6వ మేజిస్ట్రేట్ శ్రీ ఐ. రామనారాయణ్ రెడ్డి నేరారోపణలను నిన్న రూపొందించారు. దీనికిముందు ఆయన, నిందితుల స్టేట్‌మెంట్లను రికార్డుచేశారు. కేసులోనినిందితులందరు తాముచేయలేదని, కేసును విచారించవలసిందని తమస్టేట్‌మెంట్లలో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతికి గౌరవ డాక్టరేటు

లెహరాన్ యూనివర్సిటీచే సమర్పణ

లెహరాన్, మే 18

భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు లెహరాన్ విశ్వవిద్యాలయం "డాక్టర్ ఆఫ్ లిటరేచర్" అను గౌరవపట్టాను అందజేసింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్సవములో రాష్ట్రపతి జాను వ్రాసిన 22 గ్రంథాలను ఈ విశ్వవిద్యాలయానికి అందజేశారు.

కూపర్ రోదసీయానం

కెన్నడీకి నెహ్రూ అభినందన

న్యూఢిల్లీ, మే 18

రోదసీ యాత్రికుడు గార్డను కూపర్ వ్యోమయాన విజయాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అమెరికా అధ్యక్షుడు కెన్నడీకి అభినందన తెలుపుచూ తంతి పంపారు.

అంతరిక్ష పరిశోధనలో ఇది మరొక ముందడుగు ఇందుకు వ్యోమ గామి కూపర్, అమెరికన్ శాస్త్ర విజ్ఞానాలకు ప్రత్యేకంగా అభినందించవలసి ఉందని నెహ్రూ తమ తంతిలో పేర్కొన్నారు.

3లోకసభస్థానాలకు నేడే పోలింగ్

మంగళవారం నాడు ఫలితాల వెల్లడి

అమ్రోహా, మే 18

ఉత్తర ప్రదేశ్‌లోని అమ్రోహా, ఫతేపూర్, అలాహాబాద్, జాన్‌పూర్ పార్లమెంటరీ నియోజక వర్గాలనుండి లోకసభకు జరిగే ఉప ఎన్నికలలో రేపు పోలింగు జరుగుతుంది.

గడచిన రెండు మూడు రోజుల నుండి తారస్థాయిని అందుకున్న ఎన్నికల ప్రచారం గతరాత్రితో ముగిసింది. ఈమూడు ఉప ఎన్నికల ఫలితాలు మంగళవారంనాడు ప్రకటితమవుతవి. అమ్రోహాలో హఫీజ్‌మహ్మద్ ఇబ్రాహీం, ఆచార్య కృపలానీ మధ్య పోటీ ఎక్కువ ప్రాముఖ్యాన్ని వహిస్తున్నది. ఈ ఇద్దరు కాక ఈనియోజకవర్గంనుండి మరో ఆరుగురు పోటీచేస్తున్నారు. వీరిలో ఒకరు రంగంనుండి ఉపసంహరించుకున్నారు. ఫతేపూర్ నియోజకవర్గంనుండి డాక్టరు బి.వి. కేస్కార్, సోషలిస్టు నాయకులు డాక్టరు రామ్ మనోహర్ లోహియా ప్రజాసోషలిస్టు నాయకుడు భారతసింగ్ రాణా, చక్రధర్ సింగ్ పోటీచేస్తున్నారు.

జాన్‌పూరు నియోజక వర్గములో జనసంఘ నాయకుడు దీనదయాళ్ ఉపాధ్యాయ రాజ్‌దేవ్‌సింగ్ (కాం) హీరాలాల్ (ఇం) పోటీ చేస్తున్నారు.

3 కేంద్ర ప్రాంతాలకు మంత్రి మండలులు

జులై 1 న తేదీన ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 18

హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురాలలో ఈ సంవత్సరం జులై మొదటి తేదీన ప్రజా ప్రతినిధుల ప్రభుత్వాలు ఏర్పడుతవి. ఈ మూడు కేంద్ర పరిపాలిత ప్రాంతాలలోగల ప్రాంతీయ శాసనసభ్యులు శాసన సభలుగా సూర్పడుతవి. ఈ మూడు ప్రాంతాలకు మంత్రి మండలులు, ముఖ్య మంత్రులు ఉంటారు.

150 మిలియన్ టన్నులకు సాధ్యమని శ్రీ పాటిల్ విశ్వాసం

ప్రభుత్వ బియ్యం దిగుమతి విధానానికి సమర్థన

బొంబాయి, మే 18

పి.ఎల్, 480 ఒప్పందం క్రింద యునైటెడ్‌స్టేట్సునుండి ఏటా 3 లక్షల టన్నుల బియ్యాన్ని మనంతగుమతి చేసుకుంటుండటాన్ని కేంద్రఆహారవ్యవసాయమంత్రి శ్రీ పాటిల్ సమర్థించారు. ఇది మనదేశంలో పండించబడే బియ్యంలో ఒక శాతం మాత్రమే నన్నారు. ఈ దిగుమతులు లేకుంటే బియ్యం ధరలు మనదేశంలో అధికంగా పెరిగేవని, బర్మానుండి ఉప్పుడుబియ్యం దిగుమతి లేకపోతే పశ్చిమబెంగాల్‌లో ఉప్పుడుబియ్యం ధరలు గూడా పెరుగుతాయని అన్నారు వీరు.

ముఖ్య మంత్రికి 50 ఏండ్లు పూర్తి

హైదరాబాదు, మే 18

ఈ నెల 19వ తేదీతో రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ సంజీవ రెడ్డికి 50 ఏండ్లు నిండుతాయి. దేశపు వివిధ భాగాల నుండి విరి అభికార నివాస గృహమగు గ్రీన్‌లాండ్స్‌కు అభినందన సందేశాలు వస్తున్నాయి.

ఇనుపరాయి, సున్నపురాయి పరిశ్రమలకు వేజ్ బోర్డుల ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 18

ఇనుపరాయి, మాంగనీస్ పరిశ్రమకు మరియు సున్నపురాయి, డోలమైట్ పరిశ్రమకు రెండు వేతన నిర్ణాయక బోర్డుల భారత ప్రభుత్వం స్థాపించింది.

ఈ రెండు బోర్డులకు ఎల్. సి. డాలై వైర్ చైర్మన్, వేతనాలనిర్ణయానికి ఈ బోర్డులపరిధిలోనికి ఏయే పనివారల సేవాలో సరైన వేతనాల ఏర్పాటుకు ఏయే సూత్రాలప్రాతిపదికగా వేతనాల వ్యవస్థను రూపొందించాలో ఈ బోర్డులే నిర్ణయిస్తాయి.

వేతనాల వ్యవస్థను రూపొందించడంలో ఈ పరిశ్రమలలోని ప్రత్యేకాంశాలు అవసరాలు సాంఘికన్యాయము వేతనాల నిర్ణయ వల్ల ఈ పరిశ్రమల ఉత్పత్తిఖర్చుపై పడే ప్రభావ గూడా పరిశీలించబడుతుంది. ఈ రెండుబోర్డుల ప్రధాన కార్యస్థానాలు కలకత్తాలో ఉంటాయి. ఇనుపరాయి పరిశ్రమ బోర్డులో ఎల్. ఎల్. బాత్లీవాల్ ఎం.పి., జాన్‌టర్ ఆర్.ఎం. హోనావర్ ఇండిపెండెంట్ సభ్యులు, సుకుమార్ ఎన్.జి.ఎ.నాయుడు (యజమానుల ప్రతినిధులు) ఎం. జాన్, బి. పాత్రో (కార్మికుల ప్రతినిధులు) కలరు.

రెండవ వేతన నిర్ణాయక బోర్డులో డి. మెహరోత్రా ఎం.పి., డాక్టరు ఆర్. ఎం. హోనావర్ ఇండిపెండెంట్ సభ్యులు) కుకుసేన్, కె.ఎల్. దా (యజమానుల ప్రతినిధులు) వి. జి. గోపాల్, కె.వి. పోగులే (కార్మికుల ప్రతినిధులు) కలరు.

జపాన్ పద్ధతి వ్యవసాయప్రదర్శనా క్షేత్రాల భారతదేశంలో అధికముగా ఏర్పాటుచేసే విషయమై తాము జపాన్ వెళ్ళినప్పుడు అక్కడి ప్రభుత్వముతో చర్చించగలమని కేంద్ర వ్యవసాయ ఆహారశాఖలమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడు తెలిపారు.

యునైటెడు కింగ్‌డమ్, యునైటెడు స్టేట్సు జపాన్ దేశాల నాలుగు దేశాల పాటు పర్యటించడానికి రేపు పాటిల్ బయలుదేరుతున్నారు.

నేటి సాయంత్రం ఇచ్చట ఇండియా జపాన్ సంఘములో మాట్లాడుతూ పాటిల్ మనదేశంలో జపానీయులు నాల్గు పదిన్నరకాల వ్యవసాయ ప్రదర్శనా క్షేత్రాల నిర్మిస్తున్నారని ఇవిమన రైతులు జపాన్ సేద్యపద్ధతుల తెలుసుకొని వానిని అమలు జరుపడానికి తోడ్పడుతున్నాయని జపాన్ వరిసేద్యపద్ధతులవల్ల ఉత్పత్తి పెరుగుతున్నదని తెలిపారు.

భారత దేశంలోని జపాన్ రాయబారి ఇట్టి ప్రదర్శనా క్షేత్రాలు 900 ఏర్పాటు చేయించాలని తలుస్తున్నదని సరిగా ఎన్ని క్షేత్రాలు ఏర్పరచబడుతవో తాము జపాన్ వెళ్ళినప్పుడు నిర్ణయిస్తామని వీరు సూచించారు.

జపాన్ వ్యవసాయపద్ధతులు ఎంతో ఆదర్శకరమైనవని, ఆచరణ యోగ్యమైనవని ఈ పద్ధతులు అనుసరించడము వల్ల మన దేశంలో వరి సేద్యం చేయబడే భూమి మిలియన్ల ఎకరాల నుండి 150 మిలియన్ టన్నుల బియ్యాన్ని పండించవచ్చని శ్రీ పాటిల్ అభిప్రాయపడినారు. ఇప్పుడు మనము

(చివరిపేజీ చూడుడు.)

హైదరాబాదులో రు.3కోట్లతో బాల్ బేరింగ్ కర్మాగారం

జపాన్ సంస్థ సహకారానికై ఒప్పందం

హైదరాబాద్, మే 13

మూడు కోట్ల రూపాయల వ్యయముతో హైదరాబాదులో బాల్ బేరింగు ఫ్యాక్టరీ స్థాపనకు జపాన్‌లోని కోయోసికో కంపెనీతో సహకారాన్ని నెరపుటకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ ఒక తాత్కాలిక ఒప్పందానికివచ్చింది. ఈ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు జి. వి. రామకృష్ణ పైపథకాన్ని పూర్తిచేసుకొని ఈవారమే జపాన్ నుండి తిరిగి వచ్చారు.

తాము కుదుర్చుకున్న తాత్కాలిక ఒప్పందం భారత ప్రభుత్వ ఆమోదానికై అందచేయబడగలదని వీరు తెలిపారు. ఫ్యాక్టరీలో బాల్ బేరింగ్‌లు సిలిండ్రికల్ రోలర్ బేరింగ్‌లు, టేపర్డు రోలర్ బేరింగ్‌లు, బైల్వేల కొరకై జర్నల్ బేరింగ్‌లు ఉత్పత్తి చేయబడుతవి. ఈ ఒప్పందపు నిబంధనల మేరకు ఇరువురు జపాన్‌లో ఉన్నారు.

ఉస్మానియా ప్రాచ్యభాషల ఇన్‌స్టిట్యూటు కృషి

మధ్యప్రాచ్యం, ఆఫ్రికా దేశాల నాకర్షిస్తోందని ఉపరాష్ట్రపతి ప్రశంస

హైదరాబాద్, మే 18

భారతఉపరాష్ట్రపతి నేడు ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయము అవరణలో ప్రాచ్యభాషల ఇన్‌స్టిట్యూటు (డైరెక్టర్ మౌరిస్ ఇస్లామికు సాంస్కృతిక కేంద్రాన్ని సందర్శించారు. ఇన్‌స్టిట్యూటు డైరెక్టర్ కార్యదర్శి డా॥ ఎం.ఎ. ఖాదర్‌ఖాన్ ఉప రాష్ట్రపతికి స్వాగతంచెప్పి సంస్థల కార్యకలాపాలను వివరించారు.

ఈ సందర్భంలో జరిగిన సమావేశములో ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ ఉర్దూలో ప్రసంగిస్తూ తాము మొదటి సారిగా ప్రాచ్యభాషల ఇన్‌స్టిట్యూటును చూడటం తమకెంతో మధ్యప్రాచ్య దేశాలు ఆఫ్రికా దేశాలలో యీ సంస్థ అతిస్వల్పకాలంలోనే అసమాన కీర్తి ప్రతిష్ఠలనార్జించిందని

వెయ్యిమంది కన్న తక్కువ సభ్యులుండి, సాలుకు వ్యాపారం 50 వేల రూపాయలు కనీసం ఉండేట్టయితే, అటువంటి పైమరి స్టోర్స్‌కి మొత్తం అయిదువేలరూపాయలకి మించకుండా దిగుమతి లైసెన్సులిస్తారు. ఎగుమతి విషయంలోనూ, బోకు స్టోర్సు విషయంలోనూ, వాటి కింద ఉన్నే చిన్న చిన్న సంఘాల వ్యాపార పరిమితి మొత్తాలను కలిపి లెక్కలోకి తీసుకొంటారు. అయితే ఇలాంటివి దిగుమతి చేసుకునే సరుకుల మొత్తంవిలువ 25వేల రూపాయలకి మించరాదు. ఏ ఒక్క సరుకు విలువా రు. 2,500కి మించరాదు.

వినిమయ సహకార సంఘాలకోసం దిగుమతిచేసిన వినిమయ సామగ్రిని, ప్రభుత్వ వర్తక సంస్థవారు బోకు సంఘాల ద్వారా పంపిణీ చెయ్యడానికి మూడా అంగీకారం కుదిరింది.

వినిమయ సహకార సంఘాలు

సరుకు దిగుమతికి సదుపాయం

న్యూఢిల్లీ, మే 18

ఎంబ్రాయిడరీ, చర్మపిల్లల ఆకర్షవస్తువులు, నిత్యకాల వస్తువులు, పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఎక్సు ఫేమిల్యులు మొదలైన వాణిజ్యము వస్తువులను వినిమయ సహకార సంఘాలు దిగుమతి చేసుకోడానికి వీలుగా కొన్ని కొత్త నిబంధనలను రూపొందించారు.

ఇంతవరకూ, వినిమయ సహకార సంఘాలు, ఇలాంటి వస్తువులు దిగుమతి చేసుకోవాలంటే మూడు షరతులు పూర్తి కావలసి ఉంది. ఒక్కొక్క సహకార సంఘములో నూరుమందికి తక్కువగాకుండా సభ్యులుండాలనీ, సాలీనా కనీసం 20వేల రూపాయలు వ్యాపారం ఉండాలనీ ఒక షరతు. కనీసం రెండేళ్ళుగా అయినా అది పనిచేస్తూ ఉన్నట్టే ఉండాలని రెండో షరతు. 14వ కాల సరుకులకుమాత్రమే దిగుమతికి లైసెన్సులు ఇస్తారు వీటికి మారక ద్రవ్యము పొదుపు కోసము 1962 అక్టోబరులో లైసెన్సులు ఇచ్చిన వాటిని మాటికి 50 వంతులు తగ్గించారు.

ఇకముందట రాష్ట్రప్రభుత్వపు సహకార సంఘాల రిజిస్ట్రార్ సిఫారసు చేసేవరకులలో, వినిమయ సహకార సంఘాలకు, వినిమయ వస్తు సామగ్రిని దిగుమతి చేసుకోడానికి లైసెన్సులు ఇవ్వాలని నిర్ణయమైనది.

నూరుమందికన్న తక్కువ సభ్యులు ఉండరాదనే షరతును ఇప్పుడు సడలించారు మామూలుగా, పైమరి సంఘాల తరఫున ఆరేడు సరుకులుకొనే బోకు సంఘాలకు సభ్యత్వము పది మొదలు 50 దాకా ఉంటుంది. పైమరి సంఘాలలో అయితే నూరుమంది సభ్యులుంటారు.

కాబట్టి బోకు వ్యాపారం కోసము సంఘాలను ఏర్పాటు చేసుకున్న సందర్భములో అటువంటివాటికి వాటి పైమరి స్టోర్సు తరఫునా, చిల్లర వ్యాపారశాల తరఫునా సరుకుదిగుమతి చేసుకోడానికి అనుమతి ఇస్తారు.

ఉద్యోగుల ప్రభుత్వ జీవితభీమాకార్పొరేషన్

హైదరాబాదులో ప్రాంతీయ కార్యాలయానికి స్వంత భవనం

హైదరాబాద్, మే 18

కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వశాఖకు చెందిన ఉద్యోగుల ప్రభుత్వ జీవిత భీమా కార్పొరేషను (ఆంధ్రప్రదేశ్) తాలూకు ప్రాంతీయ కార్యాలయం హైదరాబాదులో "సరస్వే" అనే పేరుగల భవనాన్ని (హిల్ ఫోర్టు రోడ్, సైఫాబాద్, హైదరాబాదు-22, ఇంటి నంబరు 5-9-23) కొనుగోలు జరిపింది. ఈ భవనానికి మరమ్మతులేకాక అదనముగా మరికొన్ని గదులు మొదలైన వాటి నిర్మాణం కూడా సాగుతున్నాయి. దీని తాలూకు ప్రధాన కార్యాలయాలను త్వరలోనే ఈ నూతన భవనంలోకి తరలిస్తారు.

ప్రస్తుతం ముషీరాబాదులో (క్రవాడిగూడా రోడ్, హైదరాబాదు-20) ఈ కార్యాలయం ఉన్న భవనములో దీని తాలూకు కొన్ని కారాలయాలు ఉంటాయి.

భారతదేశపు ఈజిప్టుగా రాజస్థాన్ మార్పు

ప్రతి, ఉన్ని పరిశ్రమల అభివృద్ధికి ప్లానింగ్ కమిషను తోడ్పాటు

జైపూర్, మే 18

ప్రత్తి మరియు ఉన్ని ఉత్పత్తి కేంద్రమగు రాజస్థాన్‌ను "భారత దేశపు ఈజిప్టు"గా మార్చాలని ప్లానింగ్ కమిషన్ ప్రతిపాదిస్తున్నదని శ్రీమన్ నారాయణ అగర్వాల్ తెలిపారు.

ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీ అగర్వాల్ ప్రత్తి పంటను అభివృద్ధి పరచడానికి మేహార్ గంగానగర్‌లలోని కొన్నిప్రాంతాలు సెలక్టు చేయబడినవని తెలిపారు. భాకా నీటి పారుదల విధానం క్రింద మూడవపంచవర్ష ప్రణాళికాంతానికి 70 వేల ఎకరాల భూమిలో ప్రత్తి సేద్యం చేయబడుతుంది.

రాజస్థాన్‌లో ఉన్ని పరిశ్రమ అభివృద్ధికై ప్లానింగ్ కమిషన్ ఈవరకే ఒక కోటి రూపాయల ప్రత్యేకించింది. భారత ప్రభుత్వం ఉన్ని వర్గీకరణకు తగు చర్యలు తీసుకున్నదని గూడా శ్రీమన్ నారాయణ తెలిపారు.

హైదరాబాదు-ఒంగోలు రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్సులు

ఈ నెల 20నుంచి ప్రారంభం

హైదరాబాదు, మే 18

ఆర్.టి.సి. సంస్థచే హైదరాబాదు-ఒంగోలుమధ్య యేర్పాటు చేయబడ్డ రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి ఈ నెల 20 వ తేదీ రాత్రి 8-30 లకు గోలీగూడాలోని సిటీ బస్‌స్టాండ్‌లో ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సర్వీసును 2 నెలలపాటు ట్రయలుగా నిర్వహించబడుతుంది. పెట్టుబడిపరిధిగా ఆర్. టి. సి. సంస్థ రాష్ట్రంలో రాత్రి ఎక్స్‌ప్రెస్ సర్వీసును ప్రవేశపెడుతున్నది. గుంటూరు, తంగుటూరు మీదుగా రాష్ట్ర రాజధానికి బయలుదేరే దూరప్రయాణికులకు ప్రయోజనకారిగా పుండగలదన్నపుద్దేశముతో యీ సర్వీసు యేర్పాటు చేయబడినట్లు ఆర్.టి.సి. సంస్థ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలుపబడినది.

ఒంగోలులాంటి దూరప్రాంతాల నుంచి హైదరాబాదుకు వచ్చేవారు రాత్రి నడిచే యీ ఎక్స్‌ప్రెస్ బస్సులలో ప్రయాణంచేసి మర్నాడు పుద యానికల్లా గమ్యస్థానానికి చేరుకొని పెటనే పగరంలో తమ పనులను చక్కబెట్టుకోడానికి వీలేర్పడగలదని ప్రకటనలో వివరించబడినది. హైదరాబాదునుంచి దూరంలో వున్న తమ స్వస్థలాలకు (ఒంగోలు ప్రాంతాలకు) బయలుదేరేవారు తమప్రయాణాభోజనము పూర్తిచేసుకొని యీ సర్వీసులో బయలుదేరి మరునాడు ఉదయానికి ఒంగోలు చేరుకోవచ్చునని దానిలో తెలుపబడినది. ఇంకా ప్రకటనలో యీ క్రింది విధంగా తెలుపబడినది. ఈ బస్సు ప్రయాణంలో ప్రయాణీకులకు ఎలాంటి అలసట, విసుకుదల కలుగకుండా ఆర్. టి. సి. అధికారులు తగు ఏర్పాటును చేశారు. ఈ సర్వీసు కొరకు ముచిసదుపాయాలుగల కొన్ని బస్సులు ప్రత్యేకించ బడ్డాయి. ఈ డీలక్సు బస్సులలో ప్రయాణించే వారికి ప్రయాణం సమయంలో మ్యాగజైన్‌లు సరఫరా చేయబడతాయి. హైదరాబాద్-ఒంగోలు రూట్‌లో యీ బస్సులు ఆగే తావులందు ప్రయాణీకుల సౌకర్యార్థం ఫలహార శాలలు అదు బాటులో వుంచబడుతాయి. జగ్గయ్యపేట వద్ద సర్వీసుకు సంబంధించిన బస్సుల మార్పు జరుగుతుంది. రాత్రి ఎక్స్‌ప్రెస్ సర్వీసు బస్సు రాత్రి 9 గంటలకు హైదరాబాదు నుంచి బయలుదేరి మర్నాడు ఉదయం 7-30 లకు ఒంగోలుకు చేరుకుంది. ఈ సర్వీస్ బస్సు ఒంగోలు నుంచి రాత్రి 7 గంటలకు బయలుదేరి హైదరాబాదుకు తెల్లవారు జామున 5-20లకు చేరుతుంది. ఈ రూటుపై నడిచేబస్సులు నార్కెట్‌పల్లి, సూర్యాపేట, కోదాడ, జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడ గుంటూరు, చిలకలూరిపేటలందు ఆగుతుంది. హైదరాబాదు, ఒంగోలు ప్రాంతాలనుంచి వచ్చిపోయే రాత్రి ఎక్స్‌ప్రెస్ సర్వీసుబస్సులు గుంటూరులో 30 నిమిషాలసేపు ఆగుతాయి. హైదరాబాదు, విజయవాడ, గుంటూరు, ఒంగోలుప్రాంతాలలో యీ బస్సులలో సీట్లు ముందు రిజర్వుచేసుకోడానికి వీలుకల్పించబడినది. విజయవాడ, గుంటూరు, ఒంగోలు ప్రాంతాల నుంచి హైదరాబాదుకు బయలుదేరే ప్రయాణీకులు తమసీట్లను ఆయా ప్రాంతాలందు ముందుగా రిజర్వుచేసుకోడానికి వీలుగా వసంత్రమములో 10, 19, 20సీట్లు యీబస్సులలో కేటాయించబడినవి. విజయవాడ నుంచి బయలుదేరేవారు. బస్సు చార్జీతో పాటు అడ్వాన్సు రిజర్వేషన్ కొరకు 2వ నయాపైసలు. వెళ్లవలసినవారికి సీటు రిజర్వుచేయబడుతుంది. 24 గంటలకు ముందుగా మనియార్డరుద్వారా బస్సుచార్జి రిజర్వేషన్ రుసుము 25 నయాపైసలు అందునట్లు పంపిన వారికి కూడా సీట్లు రిజర్వుచేయబడతాయి. హైదరాబాదు, ఒంగోలుబస్ చార్జీ రూ 13లని ఆర్.టి.సి. సంస్థ ప్రకటనలో తెలుపబడినది.

మే 21న ఢిల్లీకి కాంగ్రెస్ అధ్యక్షుని ప్రయాణం

హైదరాబాదు, మే 18

ప్రస్తుతం నిజామాబాదు, కరీంనగర్ ఆదిలాబాదు జిల్లాలలో పర్యటిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ స జీవయ్య మే 20వ తేదీన హైదరాబాదుకు వచ్చి ఢిల్లీకి 21వ తేదీన ప్రయాణమవుతారు.

సరముల దుర్బలత్వం వస్తే అంతా కోల్పోయినట్లే

* అకస్మిక మరణవేదన
* దురదృష్టము
* మనస్సు కటము
* ఎక్కువ పని
* నిరంతర మలబద్ధము

సరముల బలహీనతకు సామాన్య కారణాలు

* మలి మరుపు
* భీత వృక్కులు
* భ్రాంతి
* ఆత్మహత్యా ప్రయత్నములు
* చిత్త విభ్రమము

వీని భయంకర పరిణామములు సరముల దుర్బలత్వమునుపోగొట్టుటకు ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారా గాని, వ్యక్తిగతముగా గాని సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి

NAVARATNA KALA Pharmacy: Jullundur City (India)

రాష్ట్ర కాంగ్రెసు మహిళా మహాసభ

రాష్ట్రమంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి అధ్యక్షతన ఆహ్వానసంఘ మేర్పాటు

హైదరాబాదు, మే 18

గాంధీభవన్‌లో నిన్న ఉదయము జరిగిన ఎ. పి. సి. సి. మహిళా విభాగపు సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ మహిళా మహాసభ యేర్పాటు చూచుటకై రాష్ట్ర మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి అధ్యక్షతన ఒక ఆహ్వానసంఘ మేర్పాటు నేయబడినది. ఈ క్రింది వారు ఆహ్వాన సంఘ కార్యవర్గానికి నియమితులైనారు. ఉపాధ్యక్షులుగా శ్రీమతి శాంతాబాయ్ మరో ముగ్గురు నియమితులైనారు. కార్యదర్శిని శ్రీమతి ఖదీజాఆలం ఖుంష్మీరీ, కోశాధికారిణులు శ్రీమతి మహాలక్ష్మి శ్రీమతి అసీస్‌ఫాతీమా, ఆహ్వానసంఘ సభ్యులనుంచి రూ 10 లు సభ్యత రుసుము వసూలుచేయుటకు సమావేశ సభ్యులు నిశ్చయించారు. ప్రతి నిధి రుసుము రూ 3 లు నిర్ణయించబడినది. జిల్లాస్థాయిలోని కాంగ్రెసు సంఘాలకు చెందిన మహిళా విభాగాలలోని సభ్యురాండ్రువిధిగా మహాసభ ఆహ్వాన సంఘసభ్యులుగా చేర్చాలన్న నిర్ణయం తీసుకోబడినది.

రాష్ట్ర కాంగ్రెసు మహిళాసభను హైదరాబాదు రవీంద్రభారతిలో యేర్పాటు చేయుటకు ప్రధాని శ్రీ నెహ్రూచే దానిని ప్రారంభింపచేయుటకు సమావేశంలో నిర్ణయాలు తీసుకోబడ్డాయి. (ఎ. ఎస్. ఎస్.)

ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీ శాసనం వ్యవహారాలు

హైదరాబాదు, మే 18

ఆంధ్రప్రదేశ్‌లో 1963 ఏప్రిల్ నెలలో రూ 50 లక్షల అనుమతించబడిన మూలధనంతో ఒక పబ్లికుకంపెనీ మొత్తం రూ 4 న్నర లక్షల అనుమతించబడిన మూలధనంతో రెండు ప్రైవేటు కంపెనీలూ నమోదుచేయబడ్డాయి.

"ఆంధ్ర నేవిగేషన్ అండ్ కమర్షియల్ సిండికేట్ లిమిటెడ్" అనే ఒక పబ్లికు కంపెని, మరో ప్రైవేటు కంపెనీ రద్దయినందున వాటిపేర్లు రిజిస్టరులోంచి కొట్టివేయబడ్డాయి.

"సౌతిండియా బ్రేకరేటరీ లిమిటెడ్" "ధర్మాబాద్ ఆయిల్స్ అండ్ రిఫైనరీస్ లిమిటెడ్" అనే రెండు పబ్లికు కంపెనీలు రద్దయ్యాయి.

సమీక్షా కాలంలో రెండు పబ్లికు కంపెనీల డైరెక్టర్లపైన న్యాయస్థానములో రెండు ఫిర్యాదులు చేయబడ్డాయి. చట్టబద్ధంగా దఖలుపరచవలసిన పట్టికలను దఖలుపరచనందుకు ఏడు కంపెనీలపైన, వాటి డైరెక్టర్లు లేదా రిక్విడేటర్లపైన చేసిన ఫిర్యాదులపై న్యాయస్థానం తీర్పుయిచ్చింది. ఈ కేసులలో విధించబడిన మొత్తము జరిమానా రూ 485 లు.

ఆయుర్వేద ఇంజక్షన్లు

అధునిక పరికరములతో శాస్త్రీయముగా మా లేబొరేటరీలలో తయారైన ఆయుర్వేద ఇంజక్షనుల క్వాలిటీ లాగు వైద్యులకు ఉచితం.

ఇండియన్ మెడికేషన్ వర్కస్,

విజయవాడ- 2.

నేటి రాత్రి

శ్రీ మురుగన్ పిక్చర్స్:

నిరపరాధి



దర్శకత్వం:

చిత్రపు నారాయణమూర్తి

సంగీతం:

మా రెళ్ళ.

తా: ఎ. నాగేశ్వరరావు, పద్మిని, ఇ. వి. సరోజ, రాగిణి, శేషంగి.

సుభాష్

సుందరాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30.

శోభకృత్ సం॥ వైశాఖ బ॥ ఏకాదశి రా 11-47 ఉ॥ రా 11-43 ఉ॥ వ 10-33 మొ: 12-1 వరకు (శాలివాహన శకము: 29-2-1885) 19-5-1963 ఆదివారము

శోభకృత్ సం॥ వైశాఖ బ॥ ద్వాదశి రా 8-29 త్రేయతి రా 9-14 ఉ॥ వ 10-29 మొ: 11-55 వరకు (శాలివాహన శకము: 30-2-1885 20-5-1963 సోమవారము

"ఎన్ని రూపులు గొని వచ్చి యెట్లు పొడవు సూపె నేనియు దాని నే జూడ మమత నా నహంకార మన గల్గు వాని: జేరనీక త్రోచినన బ్రకృతి దానె ట్లుండ దోచు."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్-నెం. 35280

19 మే 1963

ఆదివారము

పాకిస్తాన్ మొండి పట్టుదల

—(o)—

ఈనెల పదిహేను, పదహారు తేదీల యందు ఢిల్లీలో కాశ్మీరు సమస్యను గురించి భారత, పాకిస్తాన్ దేశాల ప్రతినిధివర్గాల మధ్య జరిగిన చర్చలు విఫలమైనవి. మొన్న ఢిల్లీలో జరిగినది ఆరవ సమావేశము; యింతకు ముందు అయిదు మాసాలలోను అయిదుమారులు ఢిల్లీ, కలకత్తా, రావల్పిండి కరాచీలలో భారత, పాకిస్తాన్ ఉభయ దేశాల మధ్య కాశ్మీరు తదితర సమస్యలను గురించి చర్చలు జరిగినవి. కొద్దిరోజుల క్రిందట ఢిల్లీలో జరిగిన ఆరవ సమావేశము యింతకు ముందు జరిగిన సమావేశాలకు, చర్చలకు కొనసాగింపువంటిదే గనుక గడచిన ఆరుమాసాలలోను కాశ్మీరు సమస్య పరిష్కారానికి కొరకు చేసిన ప్రయత్నాలు విఫలమైనవని చెప్పవలెను; గత పదహారు సంవత్సరాలలోని విఫల ప్రయత్నాల చరిత్ర యందు యిది మరొక అధ్యాయము ఈ వైఫల్యానికి నూటికి నూరుపాళ్లు కారణము పాకిస్తాన్ మొండి పట్టుదల, మూఢత్వము సంప్రదింపులను పాకిస్తాన్ ఉద్దేశపూర్వకముగా భగ్నము చేసినది; యీ సమావేశాలు యిక కొనసాగకుండా చేయవలెనను తలంపుతోనే పాకిస్తాన్ ప్రవర్తించినది. లేకున్నచో యీ సమావేశాలు మరికొంతకాలము కొనసాగియుండెడివే.

గడచిన సంవత్సరము నవంబరు నెలలో కొన్ని దురుద్దేశాలతో పాకిస్తాన్ సంప్రదింపులకు సుముఖత ప్రకటించినది. భారతదేశము ఒక వైపున కమ్యూనిస్టుచైనా ప్రమాదాన్ని యెదుర్కొంటున్నది; మరొక వైపున పాశ్చాత్య రాజ్యాలవారు పాకిస్తాన్‌తో కలిసి కమ్యూనిస్టుచైనా ప్రమాదాన్ని యెదుర్కొనడానికి కాశ్మీరు సమస్యను పరిష్కరించుకొనవలెనని భారత దేశముమీద ఒత్తిడివేయుచున్నారు. ఈ క్లిష్ట పరిస్థితిని ఉపయోగించుకొని భారతదేశమును లొంగదీయవలెనని, కాశ్మీర్‌ను కబళించవచ్చునని పాకిస్తాన్ సంప్రదింపులకు సిద్ధమయినది. కనీసము ఒక్క సమావేశమునైనా ఒడుదొడుకులు, బెదరింపులులేకుండా పాకిస్తాన్ కొనసాగనీయలేదు; ప్రతి సమావేశానికి ముందు యేదోవొక అడ్డంకిని పాకిస్తాన్ కలిగించినది. సమావేశాలు, సంప్రదింపులు జరుగుచున్న కాలములోనే అక్రమిత కాశ్మీరు సరిహద్దులను గూర్చి కమ్యూనిస్టుచైనాతో పాకిస్తాన్ రహస్య ఒడంబడికను కుదుర్చుకొన్నది. న్యాయానికి యీ ఒడంబడిక కుదిరిన సమయములోనే భారత దేశము పాకిస్తాన్‌తో సంప్రదింపులను నిలిపియుండవలసినది. కాని భారత దేశము "అనవసరమైన" ఓరిమిని వహించినది. గడచిన ఆరుమాసాల సంప్రదింపులలోను భారతదేశము ఇచ్చిపుచ్చుకొను సమరస ధోరణిని కనబరచినది; పాకిస్తాన్ మాత్రము కేవలము పుచ్చుకొను హక్కును కలిగియున్నట్లు "సమర" వైఖరిని అవలంబించినది.

సంప్రదింపులకు సిద్ధమయినప్పుడు ఒక దురుద్దేశము; సంప్రదింపులను భగ్నము చేసినప్పుడు గూడ పాకిస్తాన్‌కు మరొకదురుద్దేశమున్నది. పాశ్చాత్య రాజ్యాలు భారత దేశానికి పెద్ద యెత్తున సైనిక సహాయము చేయడానికి నిశ్చయించుకొనుసమయము ఆసన్నమయినది. భారత ప్రతినిధులు పాశ్చాత్య రాజ్యాలతో సహాయ ఒడంబడికలను పూర్తిచేసుకొనబోతున్నారు. అందుచేత యీ సమయములో కాశ్మీర్ చర్చలను భగ్నముచేసి భారతదేశపు ప్రతిష్ఠకు మసిబూయవలెనని పాకిస్తాన్ పన్నాగము. పాకిస్తాన్ పన్నాగాన్ని పాశ్చాత్య రాజ్యాలు గుర్తించగలవని, పాకిస్తాన్ కోరికలకంటెను కమ్యూనిస్టుచైనా ముప్పు ప్రధానమైనదని సత్యాన్ని గమనించగలవని ఆశించుచున్నాము.

అణుపేజ్ఞాన శాస్త్రంలో పరిశోధన

నిమిత్తం కొన్ని ఫెలోషిప్పులు

న్యూఢిల్లీ, మే 18

భారతదేశంలో వివిధ విశ్వవిద్యాలయాలలోనూ, పరిశోధన సంస్థలలోనూ అణువిజ్ఞానశాస్త్రం, కాస్మిక్ కిరణాలకు సంబంధించిన శాస్త్రాలలో అధ్యయనం, పరిశోధన కొనసాగించే నిమిత్తము అణుశక్తిశాఖ కొన్ని ఫెలోషిప్పులు ఇవ్వడానికి నిర్ణయించింది.

సీనియర్ ఫెలోషిప్పు క్రింద నెలకు రూ 400 లు. జూనియర్ ఫెలోషిప్పు క్రింద నెలకు రూ. 250లు ఇస్తారు. ఈ ఫెలోషిప్పు రెండు సంవత్సరాలపాటు ఉంటుంది. ప్రత్యేక సందర్భాలలో ఈ ఫెలోషిప్పు కాలపరిమితి మరో సంవత్సరం పొడిగించడానికి అవకాశము ఉన్నది.

ఈ ఫెలోషిప్పుల నిమిత్తం ఎంచుకున్న అభ్యర్థులు దేశంలో పరిశోధన కొనసాగించే లేదా విశ్వవిద్యాలయాలలో పూర్తికాలం పరిశోధనకై వినియోగించవలసి ఉంటుంది.

తమ పరిశోధనలో అవసరమయ్యే ప్రత్యేక సాధనాలు, పరికరాల కొనుగోలు నిమిత్తం ఈ పరిశోధకులకు పడాదికి ఒక వెయ్యి రూపాయలు మించకుండా గ్రాంటు కూడా మంజూరు చెయ్యడానికి వీలు కల్పించబడింది.

హుజూరాబాదు చేనేత సహకారసంఘం చౌకీదారు మృతి

హుజూరాబాద్, మే 18

శ్రీ సబ్బనవీరయ్య (పద్మశాలి) హుజూరాబాద్ చేనేత సహకార సంఘం చౌకీదారు తన 60 వ పుట్టిన నెల 13 న మృతిచెందారు. వీరికి (6) గురు కుమారులు, ఒక కూతురు కలరు.

వీరు సంఘస్థాపిత సమయములో కార్యవర్గ సభ్యునిగా కొంతకాలము గ్రామ పెద్దమనిషిగా వ్యవహరించి, 1954 ఏప్రిల్ నుండి సంఘంలో చౌకీదారుగా పనిచేసెను.

స్పష్టవాది, నిస్వార్థపరుడు, విశ్వాసపాత్రుడుగా 10 సం॥లు ఎలాటి ఆక్షేపణ లేకుండా పనిచేసియుండెను.

సంతాపసూచకముగా సంఘ కార్యాలయమునకు ఆరోజు సెలవు ఇవ్వబడినది.

యుగోస్లేవియా నుండి 3 కోట్లు విలువచేసే మందుగుండు సామాను

న్యూఢిల్లీ, మే 18

సుమారుమూడుకోట్లరూపాయలు విలువచేసే మందుగుండు సామాను భారతదేశానికి సరఫరా చేసేందుకు యుగోస్లేవియా — ఇండియా నిన్న ఒక ఒప్పందంపై సంతకాలుచేసినవి.

.....

దీర్ఘకాలిక విదేశ సైనిక సహాయానికి టి. టి. కె. ప్రయత్నం

వాషింగ్‌టన్, మే 18

భారత రక్షణ, ఆర్థిక సమన్వయ సాధక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అమెరికా ఉన్నతాధికారులతో నిన్నకూడా చర్చలు కొనసాగించారు. సైనికశక్తిని పెంపుదల చేసుకోవడానికి ఇండియా తలపెట్టిన ప్రణాళికలపై చర్చలు జరిపారు.

ఏ విధమైన సైన్యాన్ని వైమానిక దళాన్ని యే రూపు చేసుకోవడం ఆర్థిక సైనికాభివృద్ధి రెంటికి సంపద కేటాయింపు ఎట్టి ఆయుధాలు కావాలో అను అంశాలపై చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది.

అమెరికా, బ్రిటన్, ఇతర కామన్‌వెల్తు సభ్యదేశాల నుండి దీర్ఘకాలిక సైనిక సహాయం పొందడానికి కృష్ణమాచారి ప్రయత్నిస్తున్నారు.

గతసంవత్సరం

196 కోట్లు ఇండియాకు అమెరికా అప్పు

న్యూఢిల్లీ, మే 18

ఇండియా పారిశ్రామికాభివృద్ధి విషయంలో 1963 ఆర్థిక సంవత్సరంలో కూడా అమెరికా ముఖ్యభూమిక నిర్వహించింది. ఇండియా రైల్వేలకి, విద్యుత్పథకాలకి, యంత్రాలూ, యంత్ర పరికరాల దిగుమతికీ; పారిశ్రామిక ముడిపదార్థాల దిగుమతికీ గాను అమెరికా 1962జూలై 1నుంచి ఇంతవరకూ 41,14,00,000 డాలర్లు (19[illegible] కోట్ల రూపాయలకు సమమైన అమెరికన్ ద్రవ్యం) మేరకు ఋణాలిచ్చింది.

1951లో ఇండియా పారిశ్రామికాభివృద్ధి కృషి పూనుకొన్నప్పటి నుంచి ఈ రంగాలకు అమెరికాలో ఇచ్చిన మొత్తం డాలర్ ధనం 170కోట్ల 40 లక్షల డాలర్లు (911కోట్ల రూపాయలు).

దీనినిబట్టి ఈమేటి సహాయం ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తుంది.

అమెరికా ఇట్లా ధన సహాయమే కాకుండా పారిశ్రామికాభివృద్ధిని త్వరితపరచటానికి అవసరమైన సాంకేతిక సహాయం కూడా చేసింది.

పారిశ్రామికాభివృద్ధి సత్వరముగా జరగటానికి విద్యుచ్ఛక్తి సౌకర్యాలు, రవాణా సౌకర్యాలు చాలినంతగా వృద్ధిచేసుకొనటం అవసరం. అమెరికా సహాయంలో పెద్దమొత్తాలు ఈ రెంటి అభివృద్ధికి వినియోగపడింది. ఇండియాలోవిద్యుదుత్పత్తి సౌకర్యాలనిర్మాణానికి అమెరికా డాలరు గ్రాంటులు అప్పులూ కలిసి 172 కోట్ల రూపాయల మేరకు ఇచ్చింది.

ఇదిగాక రూపాయల రూపంలో ఇచ్చిన గ్రాంటులూ, అప్పులూ కలిసి 252 కోట్ల రూపాయలయింది.

విద్యుచ్ఛక్తి రంగానికి అమెరికా ఇచ్చిన సహాయం మొత్తం 424 కోట్ల రూపాయలు.

ఇండియా మొదటి పంచవర్షప్రణాళిక ప్రారంభం కాకముందు విద్యుచ్ఛక్తి రంగంలో పెట్టుబడి మొత్తానికి ఇది మూడురెట్లు.

ఇండియా రైల్వేల విస్తరణకి, ఆధునికీకరణకి అమెరికా మొత్తం 123 కోట్ల రూపాయలు సహాయం చేసింది.

రు. 69కోట్ల విలువచేసే డిక్కు సహాయం

భారత పరిశ్రమల నిమిత్తం విదేశాల నుంచి యంత్రాలు, ముడిపదార్థాలు తెప్పించుకొనడానికి భారత ప్రభుత్వానికి అమెరికా అనేక గ్రాంటులూ, ఋణాలు ఇచ్చింది. వీటిలో 69 కోట్ల రూపాయలు విలువచేసే డిక్కుకూడా ఉన్నది. ఇవిధ ఇండియన్ పరిశ్రమలకి కావలసిన అనేక రకాల యంత్రాల దిగుమతికి, నాన్‌ఫెరస్ లోహాల దిగుమతికి, విడిభాగాల ముడిపదార్థాల దిగుమతికి గాను అమెరికా 447 కోట్ల రూపాయలు ధనం లభించేలాచేసింది.

ప్రాజెక్టులకు ముడిపెట్టని ఈ రుణాలలో చాల సౌకర్యభాగాలు భారత ప్రభుత్వానికి ఇవ్వటం జరిగింది. భారతప్రభుత్వం పబ్లికు, ప్రయివేటు రంగాలలోని పరిశ్రమలకు దిగుమతి లైసెన్సులు ఇచ్చింది. ఇండియా పారిశ్రామిక పెట్టుబడి సంస్థలు, పారిశ్రామిక పరపతి పెట్టుబడుల సంస్థలు, జాతీయ లఘుపరిశ్రమల సంస్థలు కూడా అమెరికా అప్పులిచ్చినవి.

ఇండియాలో పెద్దపరిశ్రమలు నేకం అమెరికానుంచి ఎగుమతి దిగుమతి వ్యాపారం అంతర్జాతీయాభివృద్ధి నిధి దానికి ముందు దాని పని చేస్తుండిన అభివృద్ధి పరపతి నిధివంటి అమెరికన్ సంస్థలద్వారా నేరుగా డాలర్ ఋణాలు తెచ్చుకొన్నవి. ఇట్లా తెచ్చుకొన్నవాటిలో ప్రీమియర్ ఆటో మొబైల్స్, హిందుస్తాన్ మోటార్స్, టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీ, ఢిల్లీ క్లాత్‌మిల్స్, హిందుస్తాన్ అల్యూమినియం, టిరియాల్ సేపర్ మిల్స్, నేషనల్ రేయాన్ కార్పొరేషన్ వంటి సంస్థలున్నవి.

ఇండియాలో పరిశ్రమలు పెట్టిన అమెరికన్ సంస్థలకు, వాటితో భాగం కలిసి పనిచేస్తున్న ఇండియన్ సంస్థలకు కూడా అమెరికా సహాయం చేస్తున్నది.

ఈ సంస్థలకి కూలే నిధినుంచి అప్పులు ఇస్తారు.

అమెరికా పబ్లికు లా (పి.ఎల్.) 480కి ప్రతినిధులసభాసభ్యుడు హెచ్. కూలే ప్రతిపాదించిన ఒక సవరణ ద్వారా ఈ అప్పులకు అవకాశకల్పించబడింది. దీని ప్రకారము ఇండియాలో అమెరికన్ వ్యవసాయ దిగుమతుల ప్రక్రియమువల్ల చేకూరిన ధనములో కొంత భాగాన్ని ఇట్లా అప్పులివ్వవచ్చు. ఇంతవరకు ఈ సౌకర్యంక్రింద 22 సంస్థలకు 19 కోట్ల 20 లక్షలరూపాయలమేరకు అప్పులు లభించినవి.

రబ్బర్ ఫ్యాక్టరీలకు అమెరికా అప్పు

గుడ్‌ఇయర్ టైర్ రబ్బర్ కంపెనీ (ఇండియా) సంస్థ ఢిల్లీ సమీపానబల్లభ్‌నగర్‌లో పెద్దరబ్బరు టైరు ఫ్యాక్టరీ నెలకొల్పటానికి దానికి కూలేనిధినుంచి పెద్దఅప్పు లభించింది. ఇంకా దక్షిణాదినడన్న మద్రాస్ రబ్బరు ఫ్యాక్టరీ, ప్రీమియర్ టైర్స్ సంస్థలకి కూడా అప్పులు లభించినవి.

బారేలీ (ఉత్తరప్రదేశ్)లో ఇండియాలోనిల్లా పెద్దకృత్రిమ రబ్బరు ఫ్యాక్టరీని నెలకొల్పుతున్న సిఫటెక్స్ అండ్ కెమికల్స్ సంస్థకి (6 కోట్ల 50 లక్షల రూపాయలు) ఋణంలభించింది. కూలే నిధినుంచి ఇంత పెద్ద అప్పు మరెవరికీ ఇవ్వలేదు. ఇంకా మైసూరు సిమెంట్సు, హిందూస్తాన్ అల్యూమినియం, శేషసాయీ పేపర్ అండ్ బోర్డు, కారియర్ ఏర్‌కండిషనింగ్ అండ్ రిఫ్రిజరేషన్, ఎస్సెల్-ఓ (ఇండియా) సంస్థలకు కూడా ఋణాలు లభించినవి.

నవంబరులో వినోబా నేపాల్ సందర్శన

ఖట్మాండు, మే 18

ఆచార్య వినోబాభావే ఈ సంవత్సరము నవంబరు మాసంలో నేపాల్ సందర్శిస్తారు

నేపాల్‌కుచెందిన ప్రముఖ గాంధేయవాది తులసీమెహర్ ఖట్మాండు సమీపాన ఒక ఆశ్రమాన్ని నడుపుతున్నాడు. సర్వోదయ నాయకుడు వినోబాను కలుసుకొని, నేపాల్‌లో కార్యక్రమం నిర్ణయించడానికిగాను కలకత్తాకు బయలుదేరి వెళ్లారు.

భారత-చైనా సరిహద్దు సమస్య

మరికొన్ని ప్రశ్నోత్తరాలు

ప్రశ్న: భారత-చైనా దేశాల మధ్య ఎప్పుడు, ఎలా పోరు ప్రారంభమయింది?

సమా: భారత-చైనా వివాదాన్ని శాంతియుత సంప్రదింపులద్వారా పరిష్కరించుకునేందుకు భారత ప్రభుత్వం జరుపుతున్న కృషిలో భాగంగా, లఢక్ (అక్కడ చైనా భారత భూభాగంలో 12 వేల మైళ్ళ ప్రాంతాన్ని బలవంతంగా స్వాధీనపరుచుకుంది)లో యథాతథ స్థితిని నెలకొల్పేందుకు ఉభయ పక్షాలూ చర్చలు జరపాలనీ, అత్యుత్సాహ సరిహద్దు సమస్య తుది పరిష్కారానికి సంభాషణలు జరుపవచ్చునని భారత ప్రభుత్వం 1962 ఆగస్టు 22 వ తేదీన చైనా ప్రభుత్వానికి సూచించింది.

కాని, యీ వివాదాన్ని పరిష్కరించేందుకు చైనా యితర చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. 1962 సెప్టెంబరు 8 వ తేదీన చైనా సేనలు తొలిసారిగా భారత ఈశాన్య సరిహద్దు రేఖను దాటివచ్చాయి. ఆ పార్శ్వంలోని భారత సరిహద్దు గస్తీ పౌకులలో ఒకదానిపై దాడి జరిపాయి. (1960 ఏప్రిల్ 25 వ తేదీన శ్రీ చౌఎన్‌లై పత్రికా విలేఖరుల గోష్ఠిలో "సరిహద్దు తూర్పు రంగంలో ప్రస్తుతపరిస్థితిని కొనసాగించ సిద్ధంగా వున్నాం. మెక్‌మోహన్ రేఖను మేము అతిక్రమించం" అని చెప్పారు.)

చైనా రహస్య పథకాలేమిటో తెలియక, కారణం లేకుండా యీ దాడి జరిగినప్పటికీ, అంతర్జాతీయ సరిహద్దుకు ఆవలివైపుకు తమ దళాలను ఉపసంహరించుకోవలసిందని చైనాకు భారత ప్రభుత్వం పత్రాలు పంపుతూనే వుంది. ఉద్రిక్తతను తగ్గించేందుకు, చర్చలను కొనసాగించేందుకు వీలుగా తాజా దురాక్రమణవల్ల ఏర్పడిన స్థితిని సరిదిద్దవలసిందని 1962 అక్టోబరు 6 వ తేదీన భారత ప్రభుత్వం చైనాకు వ్రాసింది.

అక్టోబరు 20 వ తేదీన చైనా భారత ఈశాన్య రంగంలోనూ, లడఖ్‌లోనూ భారీ యెత్తున దాడిని ప్రారంభించింది. శాంతియుత మార్గాలలో యీ సమస్యను పరిష్కరించుకోవడం చైనాకు యిష్టంలేకనే భారతదేశంపై పెద్దఎత్తున దాడి జరిపేందుకు చైనా రహస్యంగా సర్వసన్నాహాలూ చేసుకుందని తేలినిబట్టి తేటతెల్లమవుతోంది.

పంచశీల ఒప్పందం ఉల్లంఘన

ప్రశ్న: 1954 లో భారత, చైనాలు కుదుర్చుకున్న పంచశీల ఒప్పందం వివరాలేమిటి?

సమా: ఇండియా, టిబెట్ లమధ్య వ్యాపారం, రవాణాలను గురించిన ఒప్పందంపై 1954 ఏప్రిల్ 29 వ తేదీన సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ఆ యేడాది జూన్ 3 వ తేదీన ధృవపరచబడింది. పూర్వం భారతదేశాన్ని పాలించిన బ్రిటిష్ ప్రభుత్వానికి టిబెట్‌లోగల ప్రత్యేక హక్కులను భారత ప్రభుత్వం యీ ఒప్పందం క్రింద వదులుకుంది. టిబెట్ చైనాకు చెందినదేనని స్పష్టంగా ఇండియా గుర్తించింది.

శాంతియుత సహజీవన పంచసూత్రాల పంచశీలకూ కట్టుబడి వుటామని ఉభయదేశాలూ యీ ఒప్పందం పీఠికలో వ్రాసుకున్నాయి. అవి ఏమిటంటే: పరస్పర ప్రాంతీయ సమగ్రతనూ, సర్వ సార్వభౌమత్వాన్నీ గౌరవించడం, ఒకరిపై ఒకరు దురాక్రమణ జరపకపోవడం, ఒక దేశపు అంతరంగిక వ్యవహారాలలో మరో దేశం కలుగజేసుకోకపోవడం, పరస్పర సమానత, పరస్పర ప్రయోజనాలను కృషి చేయడం, శాంతియుత సహజీవనం.

1962 జూన్ 2 వ తేదీన యీ ఒప్పందం రద్దయింది. చైనా మోసపు ప్రవర్తనవల్ల పైన పేర్కొన్న ఉన్నత నీతి సూత్రాలకు భంగం కలగడంతో ఆ ఒప్పందం గడువు పొడిగించబడలేదు.

శాంతియుత పరిష్కారానికి ఇండియా గైకొన్న చర్యలు

ప్రశ్న: తొమ్మిదేళ్ళపాటు సంప్రదింపులూ, ఉత్తర ప్రత్యుత్తరాలూ జరిగినా భారత, చైనా దేశాలు సరిహద్దు సమస్యను ఎందుకు పరిష్కరించుకోలేక పోయాయి? ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకు భారతదేశం ఏ చర్యలు తీసుకుంది?

సమా: భారత, చైనా సరిహద్దు సమస్యను పరిష్కరించేందుకు భారత ప్రభుత్వం గత తొమ్మిదేళ్ళుగా కృషి చేస్తూ వచ్చింది. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ యిందుకు వ్యక్తిగత గా దోహదం చేశారు. కాని, చైనా నాయకులు వాటికి విఘ్నాలు కలిగిస్తూ వచ్చారు. ఒకవైపున ధర్మపన్నాలు వల్లిస్తూనే రహస్యంగా తమ దళాలను భారత భూభాగంలోకి నడిపించారు. పైగా, భారతదేశమే సంప్రదింపులకు విఘ్నాలు కలిగిస్తోందని ఆరోపిస్తూ వచ్చారు.

ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు భారతదేశం అనేక నిర్దిష్టమైన చర్యలు తీసుకుంది. 1954 ఏప్రిల్‌లో భారతదేశం చైనాతో పంచశీల ఒప్పందం కుదుర్చుకోవడానికి భారత ప్రభుత్వం అనుసరిస్తున్న శాంతి విధానమే కారణం.

1954లో చైనా దళాలు భారత భూభాగములోకి చొచ్చుకువస్తూవున్నప్పుడు, భారత ప్రభుత్వము వాటి ప్రవర్తనమీద ఎటువంటి అభ్యంతరమూ చెప్పకపోవడానికి కారణం యీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకునేందుకు ఆ పద్ధతి తోడ్పడుతుందనే.

1958 ఏప్రిల్, మే నెలలలో భారత ప్రభుత్వ ఆహ్వానంపై ఉభయ పక్షాల ప్రతినిధులమధ్య జరాక్షరోపే (చైనీయులు దీనిని ఫుంగ్ అనేవారు)న భారత, చైనా సరిహద్దులో వున్నపట్టణం, ఇది కూడా తమ భూభాగంలోనే వుందని చైనా ప్రకటించింది, దీన్ని గురించి చర్చలు జరిగాయి. ఆ ప్రాంతాన్ని గురించి చైనాకు ఆ దళాలు ఏమీ తెలియవని ఆ చర్చలలో తేలింది. ఆ దళాలు నిష్ప్రయోజనమయ్యాయి.

చైనా నివారణ

లడఖ్‌లో చైనా తనవని చెబుతున్న ప్రాంతము వెనుకకు భారతదేశం తన దళాలను ఉపసంహరించుకోవాలనీ, అలాగే, చైనా భారత పటాలలో చూపబడిన సంప్రదాయసిద్ధమైన సరిహద్దు రేఖకు వెనుకకు చైనా తన దళాలను ఉపసంహరించుకోవాలని భారత ప్రభుత్వము 1965 నవంబరు 16వ తేదీన ప్రతిపాదించింది. సరిహద్దు సంఘర్షణలను నివారించడం ఈ ప్రతిపాదన లక్ష్యం. చైనా యీప్రతిపాదనను కూడా నిరాకరించింది.

— 1960లో ఉభయదేశాల అధికార బృందాలూ భారత-చైనా సరిహద్దుకు సంబంధించిన పత్రాలనూ, సాక్ష్యాధారాలనూ పరిశీలించేందుకు సమావేశమయ్యారు. భారత ప్రభుత్వం 1961 ఫిబ్రవరి 14వ తేదీన ఆ రెండు బృందాల నివేదికలనూ ప్రచురించింది. చైనా మొదట్లో యీ నివేదికను గురించి అసలు ప్రకటనే చేయలేదు. ఆ తరువాత అంటే, భారతదేశం ఆ నివేదికను ప్రచురించిన 14 నెలల తరువాత చైనా తమ ఉద్యోగులు సమర్పించిన నివేదికలోని భాగాలను మాత్రమే వెలువరించింది.

లడఖ్‌లో ఉభయదేశాల దళాల ఉపసంహరణను గురించి భారత ప్రభుత్వము 1959 నవంబరు 16వ తేదీన చేసిన ప్రతిపాదనను 1962 మే 14వ తేదీన మరోసారి చైనా ప్రభుత్వం దృష్టికి తెచ్చింది. భారత భూభాగములో చైనీయులు నిర్మించిన అక్సాయ్‌చిన్ రోడ్డుపై పౌర రవాణా కూడా అనుమతిస్తానని భారతదేశం ప్రకటించింది. ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారతదేశం నాడుగా కోరడ వల్లనే భారతదేశంపై ప్రకటన చేసింది. చైనా దీనిని కూడా నిరాకరించింది.

ఆక్రమిత భూభాగాలను ఖాళీ చేయనని చైనా

1960 డిసెంబరులో ఉభయదేశాల అధికార బృందాలు సమర్పించిన నివేదికలు ఆధారంగా, ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితి తొలగిపోయిన అనంతరం, చర్చలు తిరిగి కొనసాగిద్దామని 1962 జూలై 26వ తేదీన భారత ప్రభుత్వం సూచించింది. కాని అన్యాయంగా ఆక్రమించుకున్న భారతభూభాగాలను ఖాళీ చేయనని, అధికారబృందాల నివేదిక ఆధారంగా చర్చలు సాగించడానికి తాను సుముఖంగా లేనన్నానని చైనా ప్రకటించింది.

లడఖ్‌లో యథాతథ పరిస్థితిని నెలకొల్పేందుకు తీసుకోదగు చర్యలను పక్షుత్వాలూ చర్చించాలని భారత ప్రభుత్వము 1962 ఆగస్టు 22వ తేదీన సూచించింది.

ఈ చర్యలను అమలునిర్ణయించేందుకు ఒకవైపున ఉభయ ప్రత్యుత్తరాలు జరుగుతూ వుండగా చైనా దళాలు సరిహద్దు తూర్పురంగంలోకి 1962 సెప్టెంబరు 8వ తేదీన చొచ్చుకువచ్చాయి.

అప్పుడుకూడా, భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి 1962 అక్టోబరు 6వ తేదీన వ్రాసిన లేఖలో తమ దళాలను అంతర్జాతీయ సరిహద్దుకు వెనుకకు ఉపసంహరించుకోవలసి దనీ ఉద్రిక్తతను తగ్గించేందుకు చర్చలు ప్రారంభించవలసినదని అభ్యర్థించింది.

1962 అక్టోబరు 20 నాటి చైనా దాడి అనంతరం కూడా యీ సరిహద్దు సమస్యా పరిష్కార బాధ్యతను అంతర్జాతీయ స్థాయిసమావేశానికాని, లేదా మధ్యవర్తికైనా అప్పగించాలని ప్రధానమంత్రి (శ్రీ నెహ్రూ) సూచించారు. మొదటి సూచనకు చైనా సమాధానం చెప్పలేదు. అంతర్జాతీయ సుస్థిరత్వ ప్రతిపాదనను నిరాకరించింది,

ఆఫ్రో ఆసియా, ఆసియా మిత్రదేశాలు కొలంబోలో సమావేశమై, భారత, చైనా దేశాలు సంధానకర్తలు ప్రారంభించేందుకు 1962నవంబరులో ఒక ప్రతిపాదనను రూపొందించాయి.

భారత ప్రభుత్వం 1963 జనవరి 27వ తేదీన యీ ప్రతిపాదనకు పూర్తిగా అంగీకరించింది. కాని, చైనా దళ ఎత్తుగడలను కొనసాగిస్తూ యీ సమస్య శాంతియుత పరిష్కారానికి అడ్డంకులు కల్పిస్తూనే వుంది.

క్రమశిక్షణే జాతికి జీవగర్ర

నగరములో డా॥ జాకిర్‌హుస్సేన్ అభిభాషణ

హైదరాబాదు, మే 18

"క్రమశిక్షణాయుతమైన, సుసంఘటితమైన జాతిఒక్కటే ఎట్టి విదేశీ దురాక్రమణనైనాసరే సమర్థవంతముగా ప్రతిఘటించగలదు. జాతి పరిరక్షణాబాధ్యతగల దేశంలోని సైనిక నావిక, వైమానిక దళాలకు జాతీయవిద్యార్థి సైనికదళం నిబ్బందిని సమకూర్చవలసిఉంది

గోలకొండ పత్రిక

వ్యాసానుబంధం

ఆదివారము 19-5-1963 హైదరాబాదు

అవాంతరపరిస్థితి: రచయితలు;

దైనందిన సంఘటనలను విశ్వస్థాయిలో యోచించాలి: సహజానంద

పత్రికా ప్రతినిధి -: నమస్కారమండీ! సహజానందగారు.

శ్రీసహజానంద:- ఓహో! మీరా! నమస్కారం రండి రండి.

ప్ర:- ఏదో "తడకరీతి"తో చదువుతున్నట్లున్నారు?

స: అబ్బే! ఏం లేదండీ. ఫరవాలేదు కూర్చోండి. ఏమిటి విశేషం ఇలా వచ్చారు?

ప్ర: విశేషమే నను కోండి. ఈ అత్యవసర పరిస్థితిలో మన రచయితలు ఎంతవరకు తమ కర్తవ్యం నిర్వహించారు-అన్న అంశం పై మీతో కొంచెం సేపు ముచ్చటిద్దామని వచ్చాను.

స: ఓహో! అదా విషయం. అడగండి ప్రశ్నలు.

ప్ర: చైనావారి దురాక్రమణను అనుసరించి ఏర్పరచబడిన యీ దేశ అత్యయిక పరిస్థితిలో కొన్ని రచనలు వెలువడినాయి. తమరు చూచేవుంటారు. అవి "దేశరక్షణ"కు మొత్తంమీద ఏమైనా తోడ్పడినాయా?

స: ఈ సందర్భంలో వెలువడిన రచనలనుబట్టి చూస్తే, కొద్ది రచనలతోడ్పడినమాట నిజమే. కాని మొత్తం మీద మన రచయితలకు స్వతంత్ర భావాలున్నట్లు ఎక్కువ కనుపించవు.

ప్ర: అంటే, వారి సాహిత్యంలో "శౌర్యం" ఏదైనావుందా నా మీద అభిప్రాయం.

స: కాదు. కాదు. మన రచనలలోని ఇతివృత్తం కేవలం సమకాలిక సంఘటనలనుబట్టే మారుతున్నది.

ప్ర: అంటే.....కొంచెం వివరిస్తారా?

స: ఉదాహరణకు చూడండి. మొన్నటి దాకా "చీనీ-హిందీ" ఖామ్ ఖామ్ అన్న నినాదం వినిపించింది. "మన రచయితలు కొంత మంది రెండు దేశాలు ఒకటే" అన్న భావన స్ఫురించేటట్లు రచనలు చేశారు. ఇక్కడ ఆపుడుగా మెలగి, విందులు ఆరగించిపోయిన చౌ-ఎన్-లై మనమీద దురాక్రమణ జరిపాడు. దానితోపాటు మన రచయితల ఇతివృత్తం కూడా మారింది. రచయిత దృక్పథం ఇలా చంచలించగూడదు. వారికి మిత్ర, శత్రుత్వాలకు అతీతమైనటువంటి ధార్మికమైన దృక్పథం అవసరం. దానిలో అవాస్తవికత ఏమున్నది? చైనా దురాక్రమణ చేసినపుడు-అలాకాక ఎలా రచనలు చేస్తారు?

స: అలా అడగండి. నేను చెప్పేది ఏమంటే-సమకాలీన నైతిక, రాజకీయ, ఆర్థిక సంఘటనలు, పరిస్థితుల వెలుగులో రచనలు చేయటంలోనే రచయిత స్వాతంత్ర్యం కోల్పోయాడు. అందాకా ఎందుకు? పొద్దున్నే పత్రిక చూచేవరకూ దేశంలో ఏంజరుగుతున్నదో రచయితకు తెలియదు. రచయితలు అలా వుండగూడదు. వారు యీ సంఘటనల ననుసరించి రచనలు చేయకూడదు.

ప్ర: ఎవరికయినా రచనలు చేయాలంటే కొంత సమాచారం వుండాలి. ఆ పరిధికి సంబంధించినంత వరకు-జరుగుతున్న దైనందిన సంఘటనలు ఇతివృత్తానికి జీవం పోస్తాయి. అందువల్ల రచయిత యీ సంఘటనలనుగాక, మరే అంశాలపై ఆధారపడి తన రచనలు చేస్తాడు?

స: అసలు మానవ ప్రకృతిలోనే "వైచిత్రి" కనుపిస్తుంది. సహజంగా మిత్రభావం కానీయండి, శత్రుభావం కానీయండి-మానవునిలో ప్రారంభంనుంచేవుంటాయి. ఇలాంటి సహజ సిద్ధమైన మానవ ప్రకృతినే ఇతివృత్తంగా తీసికొని, మానవుని బలహీనతలను ఒకవైపు అతని అధికృతను మరొకవైపు చిత్రిస్తూ, రచనలు చేస్తే ఎంత బాగుంటాయి.

ప్ర: అలాంటి రచనలు చేయకపోవడానికి, బహుశా కారణం ఒకటైవుంటుంది. అవి కేవలం-కళ్లకు కనుపించక, మనస్సులోనే గుప్తమైవుండే భావాలు కనుక-ఆ భావాలు ప్రతిబింబించే రచనలకు శాశ్వతత్వం వుండదని మన రచయితలు భయపడి వుంటారేమో?

స: ఇతివృత్తం ఏదైనా, "శాశ్వతత్వం" అన్నది రచయిత సామర్థ్యంమీద, రచనలోవుండే విశిష్టతమీద ఆధారపడి వుంటుంది.

ప్ర: కేవలం మానవ ప్రకృతినే ప్రధానంగా తీసికొని వ్రాయబడి, శాశ్వతత్వం సంపాదించుకొన్న రచనలు ఒకటి రెండు చెపుతారా?

స: మహాభారతం అందుకు చక్కటి ఉదాహరణ. అందులో చరిత్ర వున్నదని నమ్ముతున్నాం. ఆనాడు వేదవ్యాసుడు మహాభారతాన్ని గ్రంథస్థం చేస్తున్నప్పుడు-కౌరవ పాండవుల జాతి సంఘర్షణను కేవలం కథగానే వర్ణించలేదు. ఆ సంఘటనలను తీసికొని-శాశ్వతంగా నిలువగల ధర్మ ధర్మాఘర్షణలో చొప్పించి, ఒక మహాకావ్యంగా రూపొందించాడు-అలాంటి గ్రంథాలకు శాశ్వతత్వం లభ్యమానం కావటంలో ఆశ్చర్యమేమున్నది?

ప్ర: ఒక విషయం అడుగుతాను. ఫలానా దేశంలో కొత్త సంస్కరణలు ఏవో ప్రారంభించారనుకోండి. నాటిని గురించి కూడా అదే పనిగా వ్రాయడమేనా?

స: అలా రాయకూడదు. కేవలం అప్పటికప్పుడు జరిగే సంఘటనలను రచయిత దృష్టిలో వుంచుకొనకూడదు. చైనాలో కొత్త మార్పులు వచ్చాయికదా, చప్పట్లు కొట్టి, కవిత్వం వ్రాస్తే-అది బాల్యదశ అవుతుంది. పరిపక్వదశ కానేరదు. ఆ మనిషిలోని మూల ప్రకృతినే దృష్టిలో వుంచుకోవాలి. దేశాల చరిత్ర వేరుకోవచ్చు కాని మనుష్యుల్లోని గుణగణాలు ఒకటే.

ప్ర: ఈనాడు చైనా మనలనునమ్మించి ఊబిలోకి దింపిందికదా! దానిని ప్రజలకు తెలియచేయటంలో తప్పేదైనావున్నదా?

స: మనం గుడ్డిగా నమ్మటంలోనే మన బలహీనత కనుపిస్తుంది.

ప్ర: దేశాల ప్రసక్తి వదిలివేసి, శాంతి భద్రతలకు ఆవశ్యకతపైన కూడ రచనలు వచ్చాయి. వాటిమాట ఏమిటి?

స: ఇలాంటి రచనలు ఎక్కువగా రాలేదు-అజేయమైన సంకల్ప శక్తి అజేయమైన ధర్మంలోనుంచే రావాలి. భూమి మీద శాశ్వతంగా నిలిచేది, కలకాలం మన హృదయాలనుస్పందించేది ఆయుధబలం కాదు; ధర్మం, ధర్మమే నిలుస్తుంది. అందుకే మన రచనల్లో-చైనాపట్ల తిరస్కారంతోపాటు ధర్మాపట్ల అంచంచల విశ్వాసం చూపటం అవసరం. నిశ్చలం నిలకడ అయి ధర్మానికి శాశ్వతస్థానంవుంది.

ప్ర: మరి యీ నాటి రచయితల కర్తవ్యం?

స. రచయితలు యీ సదవకాశాన్ని తీసికొని, సరిహద్దు సంఘటనలను సంకుచితంగావి చక, మొత్తం విశ్వస్థాయిదృష్ట్యా దానిని పరికించాలి. అప్పుడే ఉత్తమమైన గ్రంథాలు వెలువడటానికి అవకాశం వున్నది.

హాస్య చిత్రం:

"వధువు కావలెను!"

శ్రీ టి. విద్యాసాగర్

ఉదయం కాఫీత్రాగి ఆనందరావు ఇంటికి వెళ్ళాను. నేను వెళ్ళేటప్పటికి అతను వరండాలో పచార్లు చేస్తున్నాడు. నేను రావడంచూచి "గుడ్ మార్నింగ్" అని విస్ చేశాడు. ఒక క్షణం ఆగి "ఏరా! పేపరు ఇంకా రాలేదేమిటి?" అని అడిగాడు.

"మెయిల్ లేటు అయినట్లుంది!.... ఏమీ అలా అడిగావు?" అన్నాను.

"ఏమిలేదు!...ఈవేళ ఆలస్యం అయినట్లుంటేను అన్నాను.

"అహ, కాదులే! ఏదోవుంది...."

"మొన్న మనం అనుకున్నాం కదు టురా! ఆ ప్రకటన పేపరుకు పంపించాను. అది యీవేళ పడుతుందేమోనని...."

"అదా సంగతి!....ఏమిటో అనుకున్నాను."

"పంపించి వారం రోజులవుతుంది. ఇంకా యెందుకు పడలేదో అర్థం కాకుండావుంది" అన్నాడు ఆనందరావు.

"పడుతుందిలేవోయ్! తొందరేమొచ్చింది" అన్నాను.

ఇంతలోనే పేపరు కుర్రవాడువచ్చి, పేపరు యిచ్చి వెళ్ళాడు. ఆనందరావు ఆదుర్దాగా తెరిచిచూచాడు.

"పడిందిరోయ్!....యిదిగో యిటు చూడు" అంటూ నాకు చూపించాడు. నేనుకూడా ఆ ప్రకటన చదివాను. మేము వేసుకున్న పథకానికి సరిగ్గా అనుగుణంగానేవుంది.

బాగుందిరా!....మన సుబ్బారావుకు చెప్పనా యేమిటి" అన్నాను నవ్వుతూనే.

"నాయనా! ఆపని మాత్రం చెయ్యమాకు! వాడికి తెలిస్తే కొంపలంటుకుంటాయ్!"

"ఏమి! ఎందుకంత భయం!"

"నీకు తెలియదురా'....వాడికి తెలిసిందంటే గోలపెడతాడు" అన్నాడు.

నాకు అర్థమైంది. ఈ విషయం యిప్పుడు సుబ్బారావుకు చెప్పగూడదు, రహస్యంగానే వుంచాలి.

ం ం ం

సుబ్బారావు విషయంలో మేమింత రహస్యంగా వుండటానికి కారణం లేకపోలేదు. పేపరులో పడ్డ ఈ ప్రకటన వాడిని దృష్టిలో వుంచుకునే వేయించాము. లేకపోతే మాకు అవసరమే లేదు. ఇతరుల ప్రకటనలోని సారాంశమేమంటే "వధువు కావలెను! గౌరవ మర్యాదలుకల ధనికులైన కుటుంబీకుల కన్య కావలెను. అందవైకల్యమున్నా పట్టిపులేదు. వర కట్నం విషయంలోనూ, కన్యాదాత ఆస్తి విషయంలోనూ అన్ని వివరములతో ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి" ఇది ప్రకటనలోవున్న విషయం.

నిజానికి మాకు యిలాంటి ప్రకటనలు చేయవలసిన అవసరమేమీలేదు. కాని సుబ్బారావు పెళ్ళి విషయంలో మా ఆనంద్ చేసిన తెలివితక్కువ వలన కొన్ని ఇబ్బందులొచ్చిపడ్డాయి. వాటినుంచి ఎలా బయటపడాలో తెలియక ఈ పనికి పూనుకున్నాము.

అసలు ఏమి జరిగిందంటే—

ఒక రోజు సాయంత్రం నేనూ, ఆనందరావు పార్కుకు వెళ్ళాము. అప్పటికి మా సుబ్బారావు, దీనవదనంతో, "జగమే మాయా!" అన్నట్లు పోజుపెట్టి, పార్కులో చెట్లచాటున కూర్చుని వున్నాడు. మేము అనుకోకుండా అక్కడికి వెళ్ళాము. మా రాక గమనించినట్లులేదు.

"ఏరా, బాబూ! ఏమిటీవేళ అమావాస్య ముఖం పెట్టావు" అన్నాడు నవ్వుతూ.

"అహ! ఏమీలేదు" అంటూ ఉలిక్కిపడ్డాడు.

"ఏమీ లేదంటావేమిటి!....మొహం చూడు! ఎలాగుందో!"

"ఎలాగుందేమిటి! ....సరే కాని, అర్జంటుగా నాకు డబ్బు కావలసి వచ్చింది రా!"

"ఏమిటి సంగతి?"

"ఇంటి అద్దె యివ్వాలిరా! రేపటిలోగా యివ్వకపోతే, యింటాయన మెడబట్టి బయటకు గెంటేస్తాడు"

"ఏ....మి....టీ!" అన్నాడు ఆనందరావు.

"నాలుగు నెలల అద్దె ఇవ్వాలిరా! వెంటనే యివ్వకపోతే మర్యాద దక్కదు."

"యివ్వకపోతే, ఏమి చేస్తాడేమి?"

"ఏమి చేస్తాడా! నా సామాన్లు, నన్నూ బయటికి గిరాటు వేస్తే చంపేస్తే!....ఆపైన నీ దిక్కున్నచోట చెప్పుకోమంటే నా పరువేమికావాలి."

అసలు, నీకు పరువంటూ వున్నదా అని...." ఆనంద్ నవ్వాడు.

"ఊరుకోరా!....ఏరా! సుబ్బారావు! ఏ మాత్రం యివ్వాలి?" అన్నాను.

"నలభై రూపాయలు ఇవ్వాలిరా! నా చేతిలో చూడపోతే నలభై నయాపైసలు కూడా లేవు."

"ఇంకేం! ఏబూరు రోడ్ సెంటరు దగ్గర ఒక బొచ్చుపుచ్చుకు కూర్చో!" నవ్వుతూనే అన్నాడు ఆనంద్.

"ఛా! వూరుకో!....నీవంతా మరీ వెకాకోళం," అన్నాను.

"పోనీ ఒక పని చేయిరా! తెల్లవారేలోపుగా "నై" పరమేశ్వరా! అని జడాపికేసేయి" అన్నాడు పెద్ద సలహాయిచ్చేవాడిలాగా.

"దానికి కూడా డబ్బులు లేవురా"

"మరీ మంచిది. టికెట్ లేకుండా రైలు ఎక్కు! టికెట్ కలెక్టరు నీకు ఏ క్లాసూ లేకుండా ఎక్కడో అక్కడ దింపేస్తాడు" విరగపడి నవ్వాడు ఆనందరావు.

నాకూ నవ్వువచ్చింది. నేను నవ్వటంచూచి, సుబ్బారావు కూడా నవ్వేశాడు.

"ఈ కబుర్లు చెప్పకపోతే, "విటమిన్ యమ్" వుంటే చూడకూడదురోయ్" అన్నాడు సీరియస్‌గా పోజుపెట్టి.

"అబ్బాయ్! నా గగ్గర చిల్లిగవ్వ లేదు" అంటూ ఆనందరావు ఖాళీ జేబు చూపించాడు.

"నేను యిస్తాలేరా! తేపు ఊరుకోకపోతే, ఏమి చేస్తాడేమి?"

"ఏమి చేస్తాడా! నా సామాన్లు, నన్నూ బయటికి గిరాటు వేస్తే చంపేస్తే!....ఆపైన నీ దిక్కున్నచోట చెప్పుకోమంటే నా పరువేమికావాలి."

అసలు, నీకు పరువంటూ వున్నదా అని...." ఆనంద్ నవ్వాడు.

"ఊరుకోరా!....ఏరా! సుబ్బారావు! ఏ మాత్రం యివ్వాలి?" అన్నాను.

"నలభై రూపాయలు ఇవ్వాలిరా! నా చేతిలో చూడపోతే నలభై నయాపైసలు కూడా లేవు."

"ఇంకేం! ఏబూరు రోడ్ సెంటరు దగ్గర ఒక బొచ్చుపుచ్చుకు కూర్చో!" నవ్వుతూనే అన్నాడు ఆనంద్.

"ఛా! వూరుకో!....నీవంతా మరీ వెకాకోళం," అన్నాను.

"పోనీ ఒక పని చేయిరా! తెల్లవారేలోపుగా "నై" పరమేశ్వరా! అని జడాపికేసేయి" అన్నాడు పెద్ద సలహాయిచ్చేవాడిలాగా.

"దానికి కూడా డబ్బులు లేవురా"

"మరీ మంచిది. టికెట్ లేకుండా రైలు ఎక్కు! టికెట్ కలెక్టరు నీకు ఏ క్లాసూ లేకుండా ఎక్కడో అక్కడ దింపేస్తాడు" విరగపడి నవ్వాడు ఆనందరావు.

నాకూ నవ్వువచ్చింది. నేను నవ్వటంచూచి, సుబ్బారావు కూడా నవ్వేశాడు.

ఏమి ఆ పేశావేమి!.... ఎంత కురూపి అయితే అత మంచిది. నన్ను చూసి అసూయపడే వాళ్ళుంటారు."

"అయితే చేసుకుంటావన్న మాట. వయస్సు కూడా ఎక్కువే! .... మరీ పెద్దది కాదులే! అస్తి విషయంలో కు వ్వే మి సంబేసాంధనన్నట్లేదు. అంటూ ఎదో సోర్యపోయి ఆనందరావు చెప్పాడు.

"ఇంకేమి! దుదిర్చిపెట్టు అన్నాడు సుబ్బారావు, ఆశగా చూస్తూ. నాకు ఆశ్చర్య మేసింది.

"ఓరి, నీకర్కార్తి పాడుకానూ, కురూపిని చేసుకుంటావా! నాయినా, నాకీసంబంధం వద్దురా అన్నాను మొదలిపుగా.

"నాకు యిష్ట మయినపుడు, మీ కెందుకురా!

"సరే, నీయిష్టం!....చీకటి పడుతోంది. మేము పోతాము అన్నాడు ఆనందరావు లేస్తూ.

"సరే!....వాళ్లకుత్రాసి ఈవిషయం కనుక్కో అన్నాడు సుబ్బారావు.

అలాగే అని చెప్పి నాతో బయలుదేరాడు ఆనందరావు. దారిలో అసలు విషయం అడిగాను.

"ఏరా! ఎక్కడరా, ఆ సంబంధం" అన్నాను నడుస్తూ.

"నాకుమాత్రం తెలుసునటరా!.... వూరికే గిమ్మత్తుకంటే, వాడు నిజంగానే నమ్మాడు."

"చంపేశావు! అయితే ఏమిటి చేయటం?"

"ఏముంది! కొన్నాళ్ళు వాడిని తియిదాము. ఈలోపల ఎదో వొక సంబంధం చూసి ముడిపెడదాము"

"సరేకానీ!....వస్తాను! గుడ్ నైట్" అంటూ నా దారిన నేను పోయాను. ఇద్దరం మెయిన్‌రోడ్ దగ్గర విడిపడ్డాము.

ఇంటికి పోయానన్న మాటేకానీ, నా మనస్సులో ఆ సాయంత్రం సంఘటన యింకా మెదులుతునే వుంది. సుబ్బారావు అమాయకత్వానికి నవ్వు వస్తున్నది. ఒకటిరెండుసార్లు బిగ్గరగా నవ్వాను. ఇంట్లో వాళ్లకు అర్థంకాక, ఏమిటన్నారు "ఏదో జ్ఞాపకము వచ్చింది" అని సద్దేశాను.

వారంరోజులు గడిచాయి. ఆవేళ సుబ్బారావు మళ్ళీ పార్కులో కనిపించాడు. సనుయానికి ఆనందరావు కూడా అక్కడే వున్నాడు. అందువలన రోజూ వేళే ప్రశ్నే మళ్ళీ వేశాడు.

"ఏరా వాళ్లకు ఉత్తరం వ్రాశావా?"అని అడిగాడు.

ఆనందరావుకు ఏమి చెప్పటానికి తోచలేదు. "రాశాను. యింకా వాళ్ల దగ్గరనుంచి సమాధానం రాలేదు"అని చెపుదామనుకుని, బాగు పడదని వూరుకున్నాడు. అందుకని.

"ఇవేళ సమాధానం వచ్చిందిరా!" అన్నాడు గమత్తుకి.

"ఏమని వ్రాశారురా?" ఆదుర్దాగా అడిగాడు.

"ఏమిలేదు!....ఆ భూలోక సుందరి నిన్ను వరిణయమాడ నిరాకరించినదని తెలుపుటకు చింతించుచున్నాను" అన్నాడు ఆనందరావు సీరియస్‌గా పోజుపెట్టి.

"ఏముంది! నీ ఫోటో చూస్తే ఒక్కటే నిజమనిపించటంలా!"

"ఎ తమాట! నీకోసం నా శాయశక్తులా కృషి చేస్తుంటే!....వాళ్ళకు వారంరోజులు వోదికవట్టు. ఈలోపల నీ విషయం స్వయంగా కనుక్కుంటాను."

"సరే! చూద్దాంగా!" అంటూ సుబ్బారావు వెళ్ళిపోయాడు. వాడు వెళ్ళిపోయేదాకా మాసి—

"ఏరాబాబూ! మన వాడినిగంగలో ముంచేటట్లున్నావే!" అన్నాను.

"మరేం భయ లేదు! ఈలోపల ఏదో ఒకటి జరిగిపోయేస్తుంది."

"ఏమి చేద్దామని అనుకుంటున్నావు?"

"అదే తోచడంలేదు దిరా! పోనీ ఇవర్లో "వధువు కావలెను" అంటూ వొక ప్రకటనచేస్తే,..."

"చేస్తేమటుకు ఎవరన్నా సమాధాన మివ్వాలికదా!" అన్నాను.

"ఏమో! వాడి అదృష్టం బావుంటే ముంచి సంబంధమే కుదరవచ్చును."

"సరే, అలాగే పంపించిచూడు!.... అన్నట్లు కట్నం విషయం స్పష్టంగా వ్రాయి" అన్నాను.

మర్నాడు ఆనందరావు ఈ ప్రకటన పత్రికకు పంపించాడు.

ఇదీ అసలు సంగతి!....సరే! మే మనుకున్నట్లు వారంరోజులలోనే అది పేపర్లో పడింది.

ం ం ం

నాలుగు రోజులు గడిచినాయి. ఈలోగా మా ప్రకటనకు సమాధానముగా కొన్ని దరఖాస్తులు వచ్చినాయి. మరో నాలుగు రోజులలో యింకా కొన్ని వచ్చిపడ్డాయి. అన్నిటినీ ఆనందరావు భద్రంగా దాచి, నాకు చూపించాడు.

ఇద్దరమూ హాటిని జాగ్రత్తగా పరిశీలించి, వొకటి ఎన్నుకున్నాము. ఆయనెవరో కట్నం ఎక్కువ యిస్తానన్నాడు. మాకు ప్రస్తుత కావలసినది కూడా అదే! అందుకని వెంటనే మేము అంగీకరించినట్లు వాళ్ళకు సమాధానం యిచ్చాము. మర్నాడు సుబ్బారావు ఆనందరావు యింటికి వచ్చాడు. ఆ సమయానికి నేనూ అక్కడే వున్నాను.

"ఏరా! ఏమయి దిరా" ఖంగారు పడుతూ అడిగాడు సుబ్బారావు లోపలకువస్తూ.

"ఖంగారు పడమాకు! నీ అదృష్టం పండింది" అన్నాను.

"అయితే, సంబంధం కుదిరినట్లేనా"

"ఆఁ కుదిరి ది! ....యిదిగో ఫోటో" అంటూ ఆనందరావు డ్రాయరులో నుంచి ఫోటో బయటకు తీసి చూపించాడు.

సుబ్బారావు ఫొటోచూసి నిర్ఘాంతపోయాడు. అతనికి నవ్వాలో, ఏడవాలో తెలియలేదు.

"ఇతనా అదన్నా పుట్టేమిటిరా!" అన్నాడు.

"మరి కట్నం యెక్కువ కావాలంటే యి తకంటే అందమైనవాళ్ళు ఎలావస్తారు?" అంటూ ఆనందరావు నవ్వాడు.

"కట్నం వద్దు, యేమివద్దు కానీ, వెంటనే వాళ్ళకు ఉత్తరం వ్రాసేయినాకు ఈ పెళ్ళి యిష్టంలేదని...."

"ఏమి అలా అన్నావు?"

"దబ్బు సంగతి దేముడెరుగు!.... చూస్తూ చూస్తూ ఈ కురూపిని ఎలా చేసుకుంటానురా!"

"అవునులే" అంటూ అంతా గొల్లుమన్నాము.

[వరకట్న నిషేధచట్టం రాకపూర్వం తెలుపబడ్డ ప్రకటనలు దృష్టిలో వుంచుమని ఈ కథ వ్రాయబడి ది.]

కమ్యూనిస్టు దేశాలలో చైనా వాణిజ్యం తగ్గుదల

గత కొద్ది సంవత్సరాలలో ప్రపంచంలో ఇతర కమ్యూనిస్టు దేశాలతో చైనావారి వ్యాపారం విపరీతంగా పడిపోయింది. దీని మూలముగా చైనారష్యాలమధ్య వచ్చిన భేదాభిప్రాయాలు ఎంత దూరం వేళ్లు తన్ని వ్యాపించాయో స్పష్టం అవుతోంది.

సిద్ధాంతాల విషయమై రష్యాతో వచ్చిన సంఘర్షణలో చైనా పక్షం వహించిన ఒక్క అల్బేనియాతో తప్ప మిగతా కమ్యూనిస్టు దేశాలతో చైనా వాణిజ్యం 1961 లో అంతమయ్యే మూడు సంవత్సరాల కాలంలో బాగా తగ్గిపోయింది. ఈ తగ్గుదల దాదాపు 40 శాతం వరకు ఉన్నదనీ, కమ్యూనిస్టేతర దేశాలతో చైనా వాణిజ్యం ఈ కాలంలో దాదాపు 8 శాతం తగ్గిందని అంచనా.

అంతకుపూర్వం రష్యా, తూర్పు యూరపు దేశాలతో చైనా వాణిజ్యం సుమారు రూ. 1,360 కోట్ల విలువ మేరకు ఉంటూవచ్చింది. కాని 1961లో ఈదేశాలతో చైనా వారి వాణిజ్యం సుమారు 800 కోట్ల విలువ మేరకు పడిపోయింది.

1962లో ఇతర కమ్యూనిస్టు దేశాలతో చైనా వాణిజ్యం ఇంకా తక్కువ స్థాయికి పడిపోయినట్లు అందిన సాక్ష్యాలనుబట్టి స్పష్టమవుతోంది.

చైనా వాణిజ్య పరిస్థితి ఇలా ఉండగా ఇటుభారత, రష్యాదేశాల మధ్య వాణిజ్యం 1961తో అంతమైన మూడు సంవత్సరాలములో రూ. 81 కోట్ల నుంచి రూ. 124 కోట్లకు పెరిగింది.

సరుకుల రకాల వారీగా విభజించి చూచినాకూడా చైనా వాణిజ్యం క్రమంగా పడిపోయినట్లు రూఢి అవుతోంది. యంత్రాలు, పరిశ్రమలలో ఉపయోగపడే ఇతర సామగ్రిలను 1961లో రష్యా అంతకుముందు సంవత్సరాలలో కంటె చాలా తక్కువగా చైనాకు ఎగుమతి చేసింది. అంతకుముందు సంవత్సరాలలో జరిగిన సరఫరాలలో 5 వంతు మాత్రమే చైనాకు సరఫరా అయ్యాయి. చైనాకు 1960 లో రూ. 240 కోట్ల విలువమేరకు సరఫరాలు అందగా 1961 లో ఇవి రూ. 52కోట్లకు తగ్గినాయి. ఒక సమీక్షనుబట్టి 1961 లో రష్యా నుంచి అన్ని భాగాలు కూర్చిన యంత్రాలు చాలా స్వల్ప సంఖ్యలో మాత్రమే చైనాకు అందినట్లు తెలుస్తున్నది. 1961 లో చైనా నుంచి రష్యాకు బియ్యం, మాత్రమే సోయాచిక్కుళ్ళ ఎగుమతి దాదాపు 8 శాతం తగ్గిందని అంచనా.

అంతకుపూర్వం రష్యా, తూర్పు యూరపు దేశాలతో చైనా వాణిజ్యం సుమారు రూ. 1,360 కోట్ల విలువ మేరకు ఉంటూవచ్చింది. కాని 1961లో ఈదేశాలతో చైనా వారి వాణిజ్యం సుమారు 800 కోట్ల విలువ మేరకు పడిపోయింది.

1962లో ఇతర కమ్యూనిస్టు దేశాలతో చైనా వాణిజ్యం ఇంకా తక్కువ స్థాయికి పడిపోయినట్లు అందిన సాక్ష్యాలనుబట్టి స్పష్టమవుతోంది.

చైనా వాణిజ్య పరిస్థితి ఇలా ఉండగా ఇటుభారత, రష్యాదేశాల మధ్య వాణిజ్యం 1961తో అంతమైన మూడు సంవత్సరాలములో రూ. 81 కోట్ల నుంచి రూ. 124 కోట్లకు పెరిగింది.

సరుకుల రకాల వారీగా విభజించి చూచినాకూడా చైనా వాణిజ్యం క్రమంగా పడిపోయినట్లు

కోయిల

కుమారి సౌడూరి వేంకటసత్యవతి

మంజులలతా ప్రసూనాని కుసుమహిత
జననివాసంబుగాని యీ సౌధము దు
అలపులను వాతాదినంబగు రాకులేదు
ఏల, నీకు సుకు మాలియ కాలమదు

పాలయలుకం జెందువారల సొత్తులేదు
కామినీ కాముకులనేరి గానవినట
పంచమ స్థాయిమీరి, నీ పాడుపాట
గర్వభరితమతోవృత్తి గాగఁదోచు

పక్షి మృగ కీటకాది జీవములకెల్ల
పెద్దలమటంచు మనుజులు విజ్ఞులగుచు
చొండొరులబట్టి, బంధించు
చుందిరక్షుచు
పరిహసించెదు విధమొ, నీ పాటతీరు

క్షణిక జీవులు క్రిమికీట కుంబిలిలను
విదిత నిర్ణీత మార్గసంచరితలేని
గాలి దిరుగాడు పులుగుల
గమియమిమిట
స్వీయ సంచార సలిలవి శిష్టమైన
జ్ఞానవిరహిత జలచర చయమునీట
రోష భీషణఘోషవి లోలమగును
బ్రతుకు బ్రతుకెల్లనును మృగ వ్రవతి
యటవి
పరమ దివ్యాసురాగసం వత్తిలేమి
యెపుడు క్షుద్బాధకై జీవ
హి సంచరగులు

సకల సృష్ట్యాది పరిణామ సంవిబద్ధ
జన్మలన్నియుఁ గడతేరి జన్మలకుదిరి
యుత్తమోత్తమమనుజప్రవృత్తిఁబట్టి
అధమ జీవుల స్వాతంత్ర్య మపహరించి
సర్వజీవభయోత్పాత జనకమగుచు
విగత జీవుల ప్రాణాలె విరమాలల
చుస్వార్థాభిలాషులై యనవరతము
పేవధఘాత విశాదస ప్రీతిగొల్పు
ఘోర సంగ్రామరంగములో గూర్చి
గూర్చి
రక్త భక్షణ జాడవ రాజులగుచు
మసలుచున్నారు గాదెయీ
మనుజులనుచు
దెప్పినవచేల! కోపిలా? దెప్పవలదు

ఓయినీపాటయందేమొ! హాయిగలదు
పూర్వకవదీప్తి సంస్మృతిః బుట్టఁజేసి
మున్నొకప్పుడు వినినట్లు
బొడముచుండె
ప్రేమభావాల సతత బుపెచుచుండె

పరమ దివ్యామరాగి సంభవము నీదు
లలితమాధుర్య సంగీత లహరి, అదు
జోగిగ్రహియించి నాడ, వి యోగి
మద్వె
పరిసర ప్రావ్యభాషాలు జారినుండి

అమల సంజేశ దూత ధన్యోస్మినేడు
విశ్వమ్మనులుగారె పతినులు వేళపాళ
లేళ ధర్మబు సత్యాలు తెలుపకేయ
పాము, నీ గానవాహిని నాకుపొందు

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

19-5-1968 ఆదివారమునుంచి 26-5-1968 శనివారము వరకు

గ్రహగతి: మేషములో శుక్రుడు-24 నుంచి బుధుడు వృషభములో రవి 28 వరకు బుధుడు-మిధునములో 20 నుంచి రాహువు కర్కటకములో 19 వరకు రాహువు 20 వరకు కుజుడు-సింహములో 20 నుంచి కుజుడు-ధనుస్సులో 20 నుంచి కేతువు-మకరములో శని 19 వరకు కేతువు-మీన. మేష. వృషభ, మిధునములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని-భరణి కృత్తిక 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఆరోగ్య ప్రదమైన కాలము. కాని వైరము, కలహము. భీతి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 19 వరకు అరిష్టము 20 నుంచి సౌఖ్యము. 20 వరకు శత్రుభీతి 20నుంచి వైకల్యము 23 వరకు లాభము 24 నుంచి నిర్బంధ పరిస్థితి. 25 వ తేదీ నుంచిది. అశ్విని-23 వరకు యత్నీకృత కార్యాలవ్యము 24 నుంచి ప్రయత్నముతో కార్యసాధనము. 21 బంధు దర్శనము ధన లాభము. భరణి-23 వరకు ధన విషయమై ప్రయత్నము 24 నుంచి ఆకస్మిక ధన వ్యయము 21 బంధు దర్శనము అన్యకులజులతో పరిచయము. 22 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. కృత్తిక-23 వరకు నూతన వ్యాపార ప్రయత్నము 24 నుంచి ఈప్సిత కార్యవిఘ్నము. 22 బంధు దర్శనము భోజనమువల్ల నీరసము. ఇష్టమిత్ర గోష్ఠి అతినిద్ర.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము ప్రమాదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని కుటుంబ అరిష్టము, కలహము, స్థానచలనము సంప్రాప్తమవుతవి. 19 వరకు సౌఖ్యము 20 నుంచి హాని, 20 వరకు ఇనుమడించిన లాభము 20 నుంచి శత్రు భీతి 23 వరకు విరుద్ధ పరిస్థితి 24 నుంచి అనారోగ్యము. రోహిణి- 23 వరకు యత్నీకార్యదీక్ష 24 నుంచి యత్నీకృత కార్యాలవ్యము. 22 బంధు దర్శనము పుణ్యకథా శ్రవణము. 23 ఇష్టమిత్రగోష్ఠి ఇతరుల వలన శ్రమ. మృగశిర-23 వరకు మిత్రజన సహాయము 24 నుంచి ధన విషయమై ప్రయత్నము. 18 ఇష్టమిత్రగోష్ఠి విత్త వార్తలను వినుట. 23 బంధు దర్శనము సంఘములో గౌరవము. ఇష్టమిత్ర గోష్ఠి విచిత్ర వస్తు సందర్శనము.

మిథునం:

మృగశిర 3.4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు,

ఈవారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంతోష ప్రదమైన కాలము. కాని ధననాశము. విడువని వ్యయము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 19 వరకు కలహము, హాని 20 నుంచి ఇనుమడించిన భీతి 20 వరకు ఇనుమడించిన వ్యయము 20 నుంచి లాభము. 23 వరకు అనారోగ్యం. 24 నుంచి ఇనుమడించిన సంతోషము. 19, 20 తేదీలు మంచివి. ఆర్ద్ర-23 వరకు నూతన కార్యనిర్మాణము 24 నుంచి నూతన వ్యాపార ప్రయత్నము 19 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన. 23 బంధుదర్శనము మృదు మధుర పదార్థ భక్షణము. 24 ఇష్టమిత్రగోష్ఠి ప్రియ వస్త్రధారణ. పునర్వసు-23 వరకు స్వప్రజ్ఞాకార్యాలోచనము 24 నుంచి యత్నీకృత కార్యదీక్ష. 20 ఇష్టమిత్ర గోష్ఠి అన్యసహాయాపేక్ష 24 బంధు దర్శనము దేవతాభక్తి ఇష్టమిత్ర గోష్ఠి నిర్మల మనస్సు.

కర్కాటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. సంతాన యోగము మేలుగా ఉంటవి. కాని దుండగులు, అవమానము సంప్రాప్తమవుతవి. 19 వరకు ఇనుమడించిన భీతి 20 నుంచి హాని, సంతోషము 20 వరకు భేదము 20 నుంచి వ్యయము 23 వరకు ఇనుమడించిన సంతోషము 24 శత్రునాశము. 21, 22 తేదీలు మంచివి. పుష్యమి-23 వరకు అకారణ శత్రుత్వము 24 నుంచి మిత్రజన సహాయము. 20 బంధు దర్శనము రాజజన సల్లాపము. 24 బంధు దర్శనము నాటకములు సినిమాలు చూచుట 25 ఇష్టమిత్ర గోష్ఠి చిత్ర వస్త్రధారణ. ఆశ్లేష-23 వరకు విచిత్రవస్తు లాభము 24 నుంచి నూతన కార్యనిర్మాణము. 21 ఇష్టమిత్ర గోష్ఠి స్వకార్యానుకూల్యము 22 బంధు దర్శనము అన్యస్థల నివాసము ఇష్టమిత్ర గోష్ఠి స్వేచ్ఛా విహారము.

సింహం:

మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము. స్త్రీలాభము ఒనగూడుతుంది. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని హాని సంప్రాప్తమవుతుంది. 19 వరకు ఇనుమడించిన హాని. సంతోషము 20నుంచి క్లేశము. లాభము 20 వరకు సంతాపము 20 నుంచి భేదము. 23 వరకు శత్రునాశము 24 నుంచి విఘ్నములు. 23. 24 తేదీలు మంచివి. మఖ-23 వరకు ప్రాణమిత్ర వైషమ్యము 24 నుంచి మిత్రజనసల్లాపము. 21 బంధు దర్శనము అప్రియ వార్తా శ్రవణము. ఇష్టమిత్రి గోష్ఠి శయ్యాభోగము. 25 బంధుదర్శనము మానసోల్లాసము పుబ్బ-23 వరకు క్రయ విక్రయ మూలక ధనలాభము 24 నుంచి వంచకులైన మిత్రులవల్ల మోసము 21 బంధుదర్శనము అనవసర ప్రసంగములు. 22 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము. ఉత్తర-23 వరకు మిత్రజనవశ కార్యానుకూల్యము 24నుంచి ఆత్మబంధు వైషమ్యము. 22 బంధు దర్శనము చంచలమనస్సు. ఇష్టమిత్ర గోష్ఠి తాదర మాటలు.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు. హస్త, చిత్త, 1,2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభములో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. కాని దరిద్రదశ, పీడ, భీతి సంప్రాప్తమవుతవి. 19 వరకు లాభము. క్లేశము 20 నుంచి విరోధము, హాని 20 వరకు జయము 20 నుంచి సంతాపము 23 వరకు విఘ్నములు 24 నుంచి సంతోషము 19, 20, 25 తేదీలు మంచివి. హస్త-23 వరకు ఆకస్మిక రాజసన్మానము 24 నుంచి రాజకీయ వ్యవహారాటకము. 19 ఇష్టమిత్ర గోష్ఠి అరణ్యవస్తు ప్రాప్తి. 23 బంధు దర్శనము దూరవార్తా శ్రవణము. ఇష్టమిత్రిగోష్ఠి కఠిన సంభాషణ.

తులు:

చిత్త 3.4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. ఇనుమడించిన అనారోగ్యము, క్లేశము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 19 వరకు విరోధము, హాని 20 నుంచి సంతాపము, సౌఖ్యము 20 వరకు ధన నాశము 20 నుంచి జయము 23 వరకు సంతోషము 24 నుంచి వ్యసనము. 19, 20, 21, 22 తేదీలు మంచివి. స్వాతి-23 వరకు స్వాధికారాభివృద్ధి 24 నుంచి మిత్రజన వశ కార్యానుకూల్యము, 19 బంధుదర్శనము ధన విషయమై ప్రయత్నము. 23బంధుదర్శనము సత్కథా శ్రవణము 24 ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృత కార్యసాధనము. విశాఖ-23 వరకు ప్రయత్నముతో కార్య సాధనము 24 నుంచి ఆకస్మిక రాజసన్మానము. 20 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము. 24 బంధుదర్శనము శుభవార్తా శ్రవణము ఇష్టమిత్రి గోష్ఠి ఉల్లాసము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము. అనూరాధ, జ్యేష్ఠ

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంపద ఇనుమడించి యుంటుంది. కాని అనారోగ్యము, క్లేశము సంప్రాప్తమవుతవి. 19 వరకు సంతాపము, సౌఖ్యము 20 నుంచి పొరబాట్లు. 20 వరకు వ్యయము 20 నుంచి ధన నాశము 23 వరకు వ్యసనము 24 నుంచి ఆభరణ ప్రాప్తి. 21, 22, 23, 24 తేదీలు మంచివి. అనూరాధ-23 వరకు వంచకులైన మిత్రులవల్ల మోసము 24 నుంచి వ్యాపారాది ఉద్యోగ మూలక ధన లాభము, 20 బంధు దర్శనము పుణ్యకర్మాచరణ 24 బంధు దర్శనము ధన లాభము 25 ఇష్టమిత్ర గోష్ఠి వినోద క్రీడాసక్తి. జ్యేష్ఠ-23 వరకు ఆత్మబంధు వైషమ్యము 24 నుంచి సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి. 21 ఇష్టమిత్రిగోష్ఠి మధుర పదార్థ భక్షణము. 25 బంధుదర్శనము సంగీత సరస సల్లాపములు, ఇష్టమిత్రి గోష్ఠి కేళీవిలాసము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. కాని వనిని, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 19 వరకు పొరబాటు 20 నుంచి ఇనుమడించిన భీతి 20 వరకు భీతి 20 నుంచి ఇనుమడించిన వ్యయము 23 వరకు ఆభరణ ప్రాప్తి 24 నుంచి దరిద్రదశ 23, 24, 25 తేదీలు మంచివి. మూల-23 వరకు రాజకీయ వ్యవహార భీతి 24 నుంచి స్వప్రజ్ఞా కార్యాలోచనము. 21 బంధు దర్శనము అధిక వ్యయము. ఇష్టమిత్రి గోష్ఠి శుచియైన వస్త్రధారణ. 25 బంధుదర్శనము ధనలాభము. పూర్వాషాఢ-23 వరకు రాజకీయ వ్యవహారాటకము 24 నుంచి అకారణ శత్రుత్వము. 21 బంధుదర్శనము వ్యర్థముగా తిరుగుట 22 ఇష్టమిత్ర గోష్ఠి కలసివచ్చినపని చెడుట. ఉత్తరాషాఢ-23 వరకు రాజకీయ వ్యవహార జయము 24 నుంచి కించిద్ధనలాభము, 22 బంధుదర్శనము సాధుజన సందర్శనము ఇష్టమిత్రగోష్ఠి నృత్యాశ్రవణ.

మకరం:

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు. శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధన ప్రాప్తితో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కాని ఇనుమడించిన అపదచిత్తచాంచల్యము సంప్రాప్తమవుతవి. 19 వరకు ఇనుమడించిన భీతి 20నుంచి క్లేశము. సుఖము 20 వరకు కలహము 20 నుంచి భీతి 23 వరకు దరిద్రదశ 24నుంచి ఇనుమడించిన సుఖము. 19, 20, 25 తేదీలు మంచివి. శ్రవణం-23 వరకు రాజకీయ వ్యవహార జయము 24 నుంచి ప్రాణమిత్ర వైషమ్యము 22 బంధు దర్శనము శరీరశ్రమ. 23 ఇష్టమిత్ర గోష్ఠి శరీర పీడ. ధనిష్ఠ-23వరకు యత్నీకృత కార్యసాధనము 24నుంచి క్రయవిక్రయ మూలక ధన లాభము. 19 ఇష్టమిత్ర గోష్ఠి ధన వ్యయము. 23 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తు లాభము. ఇష్టమిత్ర గోష్ఠి మంద వ్యవహారములు.

కుంభం:

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని లోకుల చూపులో చులకన యగుట, శోకము సంప్రాప్తమవుతవి. 19 వరకు ఇనుమడించిన సుఖము క్లేశము 20 నుంచి హాని, ఇనుమడించిన సుఖము. 20 వరకు ఇనుమడించిన లాభము 20 నుంచి కలహము 23 వరకు శుభము 24 నుంచి వ్యయము. 21, 22 తేదీలు మంచివి. శతభిషం-23 వరకు సంగీత సాహిత్య సరస సల్లాపములయందుఆసక్తి 24 నుంచి రాజకీయ వ్యవహార జయము. 19 బంధు దర్శనము ధననిక్కచ్చి 23 బంధు దర్శనము ప్రయాణము. 24 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. పూర్వాభాద్ర-23 వరకు మిత్రజన సల్లాపము 24 నుంచి రాజకీయ వ్యవహార జయము. 20 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటకము. 24 బంధు దర్శనము శ్వేత వస్తులాభము ఇష్టమిత్ర గోష్ఠి స్త్రీ సల్లాపము.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము. ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. అదృష్టము కలసివస్తుంది. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని త్రిప్పట తప్పదు. 19 వరకు హాని, సుఖము 20 నుంచి కలహము, 20 వరకు వైకల్యము 20 నుంచి ఇనుమడించిన లాభము, 23 వరకు వ్యయము 24 నుంచి ముప్పిరిగొన్న లాభము. 23, 24 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-23 వరకు ఆకస్మిక ధనవ్యయము 24నుంచి యత్నీకృత కార్యసాధనము. 20 బంధు దర్శనము సుఖభోజనము 24 బంధుదర్శనము ధనలాభము 25 ఇష్టమిత్రిగోష్ఠి కేళీలోలత్వము. రేవతి-23 వరకు కించిద్ధనలాభము 24 నుంచి స్వాధికారాభివృద్ధి. 21 ఇష్టమిత్రి గోష్ఠి శయ్యాభోగము 25 బంధు దర్శనము మతిమరపు ఇష్టమిత్ర గోష్ఠి స్త్రీసౌఖ్యము.

నేపాలుకు భారత సాంకేతిక సహాయం

చురుకుగా నిర్మాణం సాగుతున్న త్రిశూలి ప్రాజెక్టు

త్రిశూలి బజార్ నేపాలులో ఖాట్మండుకు వాయు వ్యదిశలో 46 మైళ్ళ దిగువ త్రిశూలి నదిపై జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మాణం చురుకుగా సాగుతోంది. నేపాలులోని జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలో యిదే పెద్దది. భారత ప్రభుత్వ సహాయ కార్యక్రమం క్రింద నేపాలులో భారత ప్రభుత్వంచే నిర్మితమవుతున్న ప్రాజెక్టులలో బహుశా యిదే పెద్దది. దీనికి రూ 8,9కోట్లు ఖర్చు అవుతుందని అంచనా.

ఈప్రాజెక్టు నిర్మాణంలో దాదాపు 25 వందలమంది కార్మికులు పనిచేస్తున్నారు. శీతాకాలములో ఉన్నత పర్వత ప్రాంతాల నుంచి భోటియాలువచ్చి పని చేస్తారు. వారితోకలిసి మొత్తం పని వారి సంఖ్య సుమారు 3వేలవుతుంది. నిపుణులైన పనివారు స్థానికంగా దొరకకు కాబట్టి వారిని భారతదేశంనుంచే రప్పించుకోవలసి వచ్చింది.

సిబ్బందికి వసతుల నిర్మాణం, ఆసుపత్రి నిర్మాణం, త్రిశూలినదికి యిరువైపులా రోడ్లనిర్మాణం, పని జరుగుతున్న ప్రాంతాలకు విద్యుద్దీప సౌకర్యకల్పన, సరుకు నిలవ కేంద్రాలూ, కార్ఖానాల నిర్మాణం-యీ మొదలైన ప్రాథమిక కార్యక్రమాలు యిదివరకే పూర్తయ్యాయి.

విద్యుత్సామగ్రి, విద్యుదుత్పాదన యంత్రాలూ, విద్యుత్తుట్రాన్స్‌ఫార్మర్లూ, స్విచ్‌గేర్‌లూ, విద్యుత్తును ప్రసారంచేసే సామగ్రి-ఇవి యీప్రాజెక్టు ప్రాంతానికి చేరుతున్నాయి.

ఈప్రాజెక్టుక్రింద త్రిశూలి బజార్‌కు దాదాపు నాలుగు మైళ్ళ ఎగువన త్రిశూలినదిపై 468అడుగుల నిడివైన బారేజీని నిర్మిస్తారు. రెండు అక్విడక్టులు నిర్మిస్తారు. ఒక్కొక్కటి 3వేల కి లో వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయగల 7 విద్యుత్కేంద్రాలను నిర్మిస్తారు. మొదట్లో వీటిలో మూడింటిని మాత్రమే నిర్మిస్తారు. మిగిలిన వాటిపని తరువాత ప్రారంభిస్తారు.

మూడేళ్ళక్రితం యీప్రాజెక్టు పైపని ప్రారంభించినదాది అనేక సమస్యల నెదుర్కొనవలసి వచ్చింది. ఈప్రాజెక్టునిర్మాణానికి ఆధిపత్యం వహించిన సూపరింటెండింగు ఇంజినీర్, శ్రీ ఎన్. కె. అగర్వాల్ చెప్పినట్లు వారెదుర్కొనవలసి వచ్చిన తొలిసమస్య రోడ్లనిర్మాణం. ఈప్రాజెక్టుపని ప్రారంభమైనప్పుడు ఖాట్మండు కూ, యీ ప్రాజెక్టు ప్రాంతానికిమధ్య కంచరగాడిదలు మాత్రంవెళ్లే కచ్చా రోడ్డు మాత్రమే వుండేది. అందువల్ల అక్కడ మోటారు ట్రక్కులు కూడా వెళ్లేరోడ్డును నిర్మించవలసి వచ్చింది. నేపాలు, అమెరికా, భారత ప్రభుత్వాల త్రైపాక్షిక ఒప్పందంక్రింద నెలకొల్పబడిన నేపాలు ప్రాంతీయ రవాణా వ్యవస్థకు యీరోడ్డు నిర్మాణం అప్పగించ బడింది, 1960వ సంవత్సరం ఆఖరుకే యీనిర్మాణం పూర్తికావలసివుంది. కాని, అలా జరగనందున త్రిశూలి ప్రాజెక్టు నిర్మాణం పనికికూడా చాలా వరకు దెబ్బతగిలింది.

1963 ఫిబ్రవరినుంచి యీరోడ్డు మరమ్మతు, అభివృద్ధి బాధ్యతలు యీప్రాజెక్టు అధికారులకు బదిలీ చేయబడ్డాయి. కాని యీదశలో యీరోడ్డును అభివృద్ధి చేయడం గానీ, విస్తృతం చేయడంగానీ వీలు పడదు. ఎందుకంటే యంత్రాలనూ, సాధన సామగ్రినీ ప్రాజెక్టు ప్రాంతానికి యిప్పుడు చేరవేయవలసివుంది. 40మైళ్ళ నిడివైనయీ రోడ్డు కొండప్రాంతాలలోనిర్మించబడింది. ఖాట్మండుకూ, ప్రాజెక్టు ప్రాంతానికీ సరిగా మధ్యనరాని పేహానావద్ద యీ రోడ్డు సముద్రమట్టానికి దాదాపు 7వేల 6అడుగుల ఎత్తునవుంది. అక్కడ దట్టంగా మంచుపడుతూ వుంటుంది,

తాడీ, త్రిశూలీ నదులపై రెండు వంతెనలను నిర్మించే పని కూడా యీప్రాజెక్టు అధికారులకే అప్పగించబడింది. వచ్చే వర్షాకాలానికి ముందే యీ వంతెనల నిర్మాణం పూర్తవుతుంది.

ప్రాజెక్టు అధికారులు ఎదుర్కొనవలసి వచ్చిన రెండో సమస్య నదీగమనం వక్రంగా వుండటం, ఆ ప్రాంతం సుగమమైనది కాకపోవడమూను. ఇక, మూడో సమస్య రోజురోజుకూ పెరుగుతున్న ఖర్చులూ, నిపుణులైన పనివారు స్థానికంగా దొరకక పోవడమూను అయితే యీసమస్యలనల్లప్రాజెక్టు పనికి పెద్ద ఆటంకమేమి కలుగబోదని శ్రీ అగర్వాల్ అన్నారు.

త్రిశూలీ ప్రాజెక్టుక్రింద ఉత్పత్తి అయ్యే విద్యుత్తు పూర్తిగా నేపాల్‌లోనే ఉపయోగించ బడుతోంది ఖాట్మండూలోయ, హితేరా వేయీ విద్యుత్తును ఉపయోగించుకునే ముఖ్యమైన ప్రాంతాలు. ప్రస్తుతం ఖాట్మండుకు దాదాపు 3వేల కిలోవాట్ల విద్యుత్తుమాత్రమే సప్లయి చేయబడుతోంది. త్రిశూలి ప్రాజెక్టునుండి యిప్పుడు హెచ్చు విద్యుత్తు సరఫరా అవడంతో ఖాట్మండులో లఘు పరిశ్రమలనూ నెలకొల్పి అభివృద్ధి చేయవచ్చును. నేపాలులో ఆధునిక ఆర్థిక వ్యవస్థకు అది పటిష్టమైన పునాది.

త్రిశూలి ప్రాజెక్టు నిర్మాణం ఆప్రాంతంలో నివసించే ప్రజలకు వరప్రసాదం వంటిది. ఆ ప్రాంతం దుర్గమమైనదికావడంచేత, త్రిశూలి నదిని దాటివెళ్ళిన వారెవ్వరూ యిక తిరిగిరారని నేపాలీ ప్రజల నమ్మకం. త్రిశూలికి అవలి ఒడ్డున నివసించే వారెంత అనాగరికులంటే కరెన్సీ రూపాయిలుంటాయని వారికి తెలియదు. రూపాయినోట్లు అక్కడ చెల్లివికావు. కాని యీ ప్రాజెక్టు పని ప్రారంభమైన తరువాత, ఆపరిస్థితిలో చాలా మార్పు వచ్చింది. తమ ఆదాయం పెరిగిందనీ, తమ జీవిత విధానమూ, దృక్పథమూ మారిందనీ యీ ప్రాజెక్టు ప్రాంతంలో పనిచేస్తున్న మాన్ బహాదూర్ అనే కార్మికుడు చెప్పాడు.

అక్కడి ప్రజలు సిక్కుల నెన్నడూ చూసివుండలేదు. భారత దేశంనుంచి కొంతమంది సిక్కులు యీప్రాజెక్టు సాంకేతిక సిబ్బందిగా అక్కడికి వెళ్లినపుడు, అక్కడి ప్రజలు సిక్కుల గడ్డాలను చూసి వారు సాధువులయి వుంటారని అనుకున్నారు. సర్వసంగ పరిత్యాగులుగా వుండవలసిన సాధువులు కూడా ప్రాజెక్టు నిర్మాణంవంటి లౌకికపు పనులెందుకు చేస్తున్నారా అని ఆశ్చర్యపడ్డారు. కాని, త్వరలోనే వారు అన్ని విషయాలను తెలుసుకున్నారు. ఈభారీ జల విద్యుత్తు ప్రాజెక్టు సాఫల్యానికి స్థానిక ప్రజలు అత్యంతోత్సాహంతో భారత సిబ్బందికి సహాయ సహకారాల నందజేస్తున్నారు.

వేసవి శలవులలో సత్కాలక్షేపం

తమ్ముళ్ళూ, చెల్లాయిలూ,

"ఎందుకర్రా, అలా వూరికనే తిరక్క పోకపోతే, సెలవులొచ్చాయి గదా, కాస్త అలా మామయ్యగారింటికి వెళ్ళి రాకూడదూ?" అన్న బామ్మగారి మాటలూ,

"ఒరేయ్, అస్తమానం అలా ఎండలో తిరుగుతూవుంటే నేనూరుకోను, కాస్త నీడపట్టున వుండండి" అనే తల్లుల హెచ్చరికలూ,

"ఎక్కడకు వెళ్లావురా, ఇంత ఎండలో? మళ్ళీ విధిలోకి వెళ్ళు-నీవని చెపుతా" అనే నాన్నగారి పలుకులు రోజూ తమ్ముళ్లు, చెల్లాయిలు చాలామంది వింటూనే వుంటారు. మన ఇళ్ళల్లో సర్వసాధారణంగా ఇలాంటి హెచ్చరికలే, యీవేసవి అంతా వింటూ వుంటాం.

నాన్నగారు గాని, అమ్మగాని అలా కోప్పడటంలోను, కేకలెయ్యటంలోను ఆశ్చర్యంలేదు, చేసే "రాచకార్యం" అంటూ ఏమీలేకపోయినా మనలో చాలామంది ఎండల్లో తిరుగుతూ వుంటారు. పొద్దున్నే నాన్నగారు అలా వీధిలోకి వెళ్ళటమే ఆలస్యం మరుక్షణంలోనే ఏన్నేహితుడినో వెంటవేసికొని మిట్టమధ్యాహ్నమే షికార్లు బయలుదేరుతుంటారు తమ్ముళ్ళు.

వేసవి శలవులలో పిల్లలచేత ఏం పనులు చేయించాలో చాలామంది పెద్దవాళ్ళకు తెలియదు. "సంవత్సరం పొడుగునా చదివారులే, పాపం!యీ రెండు నెలలూ తిరిగితే ఏంపోయింది?" అన్న భావంతోనే అమ్మా, నాన్నా పిల్లలకు ఎలాంటి పనులూ అప్పగించరు. మరికొందరయితే పిల్లలు ఎండలో గోళీలు ఆడుతున్నా—చూసీచూడనట్లు వుంటారు.

తమ్ముళ్ళూ, చెల్లాయిలలో-పనీతోచని తరగతికి చెందిన వారున్నారు! గోళీలు ఆడటం, బిళ్ళంగోడు ఆడటం-అంటే వారికి ఇష్టం వుండదు. ఎండలోకి వెళ్ళటానికి బుద్ధిపుట్టదు. అందువల్ల ఒక్కొక్కరూ ఇంట్లోవుండే గవ్వలతోనే పిచ్చి, పిచ్చి ఆటలాడుకొంటూ వుంటారు.

మనందరికీ తెలుసు-గడిచిపోయిన రోజులు మళ్ళీరావని. మన జీవితాలలో ప్రతిక్షణమూ ఎంతో విలువైనదని పుస్తకాలలో చదువుకొంటూ వుంటాం. మేష్టరు కూడా పదే పదే చెపుతూవుంటారు. అందువల్ల ప్రతిక్షణాన్నీ ఉపయోగకరమైన పనులకే వినియోగించుకోవటంవల్ల చాలా లాభాలున్నాయి.

ఉపయోగకరమైన కార్యక్రమాలు చాలా రకాలుగా వుంటాయి. విద్యను సంపాదించుకొనటమే బాల బాలికల లక్ష్యం కాబట్టి, వారికి అవిద్యా సముపార్జనమే ఉపయోగకరమైన కార్యక్రమం అన్నమాట.

సెలవులలో తిరిగి పాతపుస్తకాలనే చదువుకోవటం మనలో చాలామందికి నచ్చదు. అలాచదువుకోవలసిన అవసరంకూడా వుండదు. అసలే సంవత్సరం పొడుగునా "క్లాసు" పుస్తకాలతోనే విసిగిపోయి వుంటారు.

మన వూళ్ళలో, చాలాచోట్ల గ్రంథాలయాలున్నాయి. రాజధానిలాంటి పెద్ద నగరాల్లో అయితే, గ్రంథాలయాలు అందుబాటులోనే వుంటూ వుంటాయి. అందువల్ల గ్రంథాలయాలనుసద్వినియోగం చేసికోవటం కంటె, మరో ఉత్తమమైన కాలక్షేపం వుండబోదను కొంటా. ఈగ్రంథాలయాలవల్ల మనకు పొద్దుపోతూ వున్నట్లుంది; మనం చదివే పుస్తకాలను బట్టి, కాస్తో, కూస్తో విజ్ఞానం మనకు తెలియకుండానే మన చిన్న బుర్రలలో ప్రవేశిస్తూనే వుంటుంది. మనలో చాలామంది గ్రంథాలయాల ఆవశ్యకతపైన "కాంపోజిషన్"లు వ్రాశేవుంటారు. మేష్టర్లు కూడాఎన్నోమార్లు చెప్పివుంటారు. కాని అలాంటి ఉత్తమ అలవాట్లను బాలలు ఎంతవరకు అలవరచుకొంటున్నారా అన్నదే ప్రస్తుత "సమస్య"

గ్రంథాలయాలలో ఐదురూపాయిలో, పది రూపాయిలలో చెల్లిస్తే పుస్తకాలను మనకు ఇంటికే ఇస్తారు. మనకు నచ్చిన పుస్తకాలను, మనకు ఈవలనసి వాటిని తీసికొని, మనఇండ్లకే తెచ్చి చదువుకోవచ్చును. అలా ఇండ్లకు తెచ్చుకోవటంవల్ల మరొక లాభంకూడా వుంది. మన చెల్లెళ్ళు, తమ్ముళ్ళు కూడా వాటిని చదువుకోవచ్చు.

ఇక ఐదు, రూపాయిలు లేని వాళ్ళు ఎలాగా? అన్నది కూడా ఒక ప్రశ్నే. అలాంటి వారు చక్కగా, పదిగంటలకే భోజనం చేసి, గ్రంథాలయానికి వెళ్ళవచ్చు. ఐదుగంటల వరకు చదువుకొని ఇంటికి రావచ్చును. అందువల్ల డబ్బులేనివారు, చదువుకోలేక పోతున్నామన్న బాధ పడటానికి అవకాశంలేదు.

గ్రంథాలయాలలో బోలెడన్ని పుస్తకాలు వుంటాయి. విశాలమైన గదుల్లో ఏవైపు చూచినా బీరువాలే. ఏబీరువాలో చూచినాపుస్తకాల దొంతర్లే కనుపిస్తాయి. వాటిల్లోనుంచి ఎలాంటివి తీసికొని చదువుకోవాలి?-అనే సందేహం రావచ్చును.

మనంపుస్తకాలు చదువుకొనేది గ్రంథాలయాలకు వెళ్ళేది కేవలం కాలక్షేపం కోసమేకాదు. అందువల్ల కొంత విజ్ఞానంకూడా సంపాదించుకోవటం జరగాలి. అందువల్ల విజ్ఞానం సంపాదించిపెట్టే పుస్తకాలు చదువుకోవాలి. చిన్న చిన్న కథల రూపంలోవున్న దేశ చరిత్రలు, సాహసగాథలను పోలివుండే శాస్త్రజ్ఞుల జీవితాలు మొదలైనవి ఎన్నో చదువుకోవచ్చును.

ఉదాహరణకు కొలంబస్ జీవిత చరిత్ర చూడండి. "కొలంబస్" పేరు మీరుయినే వుంటారు. అమెరికా దేశాన్ని ప్రప్రథమంగా కనుగొన్నది ఇతడేననీ మన చరిత్ర చెపుతుంది. అతడు పెద్ద వాడై పరిశోధనలు ప్రారంభించినప్పటి నుంచీ, అతని చరిత్ర చాలా ఆసక్తికరంగా వస్తుంది. రాజులు మాయా మాంత్రికులు, రాకుమారుల కథలు ఎంతవేగంతో చదువుతామో, యీజీవిత చరిత్రను కూడా అంతకు మించిన శరవేగంతో చదువుతాం. కేవలం ఇదేగాదు, ఆధునిక యుగంలో మనం చూస్తున్న యంత్రాలను కనిపెట్టిన ప్రతి శాస్త్రజ్ఞుడి జీవితమూ ఒక సాహసగాథ.

మనం ఎన్నుకొనే పుస్తకాలకు, మన అభిరుచికి చాలాదగ్గర సంబంధం వుంటుంది. మనం కూడా కొలంబస్ మాదిరి కావాలని చాలామందికి అభిలాష వుంటుంది. అలాంటి వారంతా చరిత్ర-భూగోళ శాస్త్రాలనే చదువుతారు. కొత్తయంత్రాలనుగురించి పూర్తిగ తెలిసికోవాలనే కుతూహలం వున్న బాలలు శాస్త్రజ్ఞుల పరిశోధనలను గురించే చదువుకోవచ్చు. ఈకుతూహలంవున్న తమ్ముళ్ళూ, చెల్లాయిలే మన ఇళ్ళలో అస్తమానం రేడియోలను చెడగొట్టడం, "స్టా" లను విప్పి పాడు చేయటం చేస్తుంటారు. నాన్నా, అమ్మా ఒకవైపు కోప్పడుతూ వుంటారు.

ఏం పుస్తకాలు చదవాలో తెలియని బాలలు, వాళ్ళస్కూలు మేష్టరు దగ్గర సలహాలు తీసికోవచ్చును. మేష్టర్లకు, ఆయా పిల్లల అభిరుచులు బాగా తెలుస్తాయి కనుక, వారికి తగిన పుస్తకాలను వెంటనే చెప్పగలరు.

బాలలు చదువకూడని పుస్తకాలు ఎన్నోవున్నాయి. అలాంటి పుస్తకాలవైపు దృష్టిని మరల్చటమే ప్రమాదం. కాలంవృథా కావడమే కాకుండా, చిన్న తనంలోనే ఆలోచనలు తప్పుడు మార్గాలను తొక్కుతారు. ఉదాహరణకు "డిటెక్టివ్"లు చూడండి. అవి కేవలం పనిలేని రైలు ప్రయాణీకులకే గాని, చదువుకోని అభివృద్ధిలోకి రావలసిన బాలలకుగాదు.

ఏమైనా గ్రంథాలయాలు విజ్ఞానానికి ఆలయాలు. బాలల మనో వికాసానికి వెలుగుబాటలు చూపుతాయి.

అన్నయ్య-

శోణగిరివాస రమణా!

శ్రీమతి సూరి నాగమ్మ

హృదయ కర్ణికామధ్యము దెసఁగు చున్న
జ్ఞాన తేజంబ రూపొంది గాన నయ్యె
నరుణగిరిచెంత ననుచు ని న్నెఱిఁగి కొలుచు
నరులు భవబంధములఁ జాయు టరుదె రమణ ॥

లోని వెలుఁగులోన లీనమై



హైద్రాబాద్ రోలర్ ఫ్లోర్‌మిల్స్ కం. లి.
టెండర్

హైద్రాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ ఆబిడ్ రోడ్, హైద్రాబాద్ దిగువ నుదాహరించిన వస్తువుల కొనుటకై 25-5-1968 లోపున సీల్డు టెండర్లు కోరుచున్నారు.

1. గ్రైండింగ్ స్టోన్స్‌లో రోల్ మిల్ విడిభాగములు.
2. కాస్టు ఐరన్ మరియు మిల్డు స్టీల్ పుల్లీస్.
3. పెడెస్టల్స్‌వంటి కాస్టు ఐరన్ స్క్రాప్.
4. స్క్రాప్స్ ఐరన్.
5. వుడ్ ఐరన్.
6. హాస్పియన్ ప్లాట్.
7. చెడిపోయిన సంచులు.
8. యూనిక బ్రిడ్జి 10 టన్నులు (ఆటోస్కేల్స్ అండ్ ఇంగ్లీష్ మేక్)
9. వివిధ సైజుల బాల్ బేరింగులు 50.
10. ఖాళీ సీసాలు, 45 గ్యాలన్లవి 12.
11. గ్రీస్ సీసా 1, కాలిన నూనె కలిగియున్న 2 సీసాలు.
12. కిరోసిన్ ఆయిల్ ఖాళీ టిన్నులు 14.
13. గ్రీస్ ఖాళీ టిన్నులు 6.
14. ఫిల్టర్స్ 6.

పై వస్తువులకొనుటకు ఉద్దేశ్యముగలవారు వస్తువులను పరిశీలించి (సెంట్రల్ సైల్స్)వద్ద మా ఫ్యాక్టరీ ఆవరణలో తనిఖీ చేసుకోవచ్చును.

12 వ సంయుక్త వారం!

వజకేతన్ సమర్పించు:

తేరేఘర్కే సామ్నే

రచన, దర్శకత్వం: విజయానంద్. నిర్మాత: దేవానంద్ సంగీతం: ఎస్. డి. బర్మన్.

తా: దేవానంద్, నూతన్, పద్మిణీ చౌదరి, రషీద్ ఖాన్, ఓంప్రకాశ్, హరీంద్రనాథ్ ఛట్టోపాధ్యాయ, ప్రతిమాదేవి, రాజేంద్రనాథ్.

లిబర్టీ బషీర్‌బాగ్ | ప్రకాశ్ మంగళ్‌ఘాట్ | మనోహర్ సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీజాలాలీ పిక్చర్స్ రిలీజ్.

విజయవంతముగా నడుస్తున్న ఉత్తమచిత్రం



పౌరసౌకర్యాలు-వరంగల్లు పురపాలక సంఘంలో మృగ్యమా?

(మా ప్రత్యేక విలేఖరి)

వరంగల్, మే 18

వరంగల్ పురపాలక సంఘ సర్వసభ్య సమావేశములో ఆస్తులమీద, ప్రత్యేక పన్నులను పరిశీలించి నిర్ణయించేందుకు పురపాలక సంఘ ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ అడవాల సత్యనారాయణగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. దాదాపు 17 గురు సభ్యులు ఈ సమావేశానికి హాజరైనట్లు తెల్సింది. సమావేశాన తరము అడవాల సత్యనారాయణరావు పత్రికల వారితో ప్రసంగిస్తూ పురపాలక సంఘము చేసిన పైతీర్మానము దృష్ట్యా ప్రత్యేక ఆస్తి పన్నును తిరిగి పురపాలక సంఘము సర్వసభ్య సమావేశము జరిగి నిర్ణయించేవరకు ప్రజలు ఏ విధమైన ఆందోళన పడవలసిన అవసరములేదని ప్రకటించారు.

ఏ కొత్త పన్నులైనా లేదా ఉన్న పన్నులు హెచ్చింపు అయినా పురపాలక సంఘము ఆమోదించేవరకు అమలుకు రాజాలవని, వాల్యుయేషన్ ఆఫీసర్ నోటీసు పంపినంతమాత్రము చేత జరుగగల ప్రమాదము ఏమీలేదని, ఈ నోటీసులను పురస్కరించుకొని పన్నులు తగ్గిస్తామని కొందరు వార్డుల నాయకులు, మున్సిపల్ ఉద్యోగులు నోటీసులు పొందిన పౌరులను డి వీలైనంతడబ్బు సంపాదించుకొంటున్నట్లు తమ దృష్టికి వచ్చినదని అమాయిక ప్రజలను ఈ విధముగా మోసపుచ్చటము ఎవరికైనాతగినపనికాదన్నారు.

పౌరులు ఇకముందు ఇటువంటి బూటకపు మాటలకు-లేనిపోని ఆందోళనలకు గురిఅయి, తొందరపడుగుగ పడరాదని శ్రీ సత్యనారాయణ హెచ్చరించారు.

నగర పౌరశుద్ధ్యము వ్యవహారాధ్యతగల కర్తవ్య పరాయణులైన ఉద్యోగులు నిర్వహించవలసిన విధి. అట్లా జరిపించవలసిన బాధ్యత ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ది. సాధారణ పరిపాలనా కార్యక్రమమైన ఇటువంటి పనులను నిర్వహింపచేయుట ప్రజలచేత ఎన్నుకోబడి పురపాలనాధికారాన్ని స్వీకరించిన అధ్యక్షుల వారిది. వారు తమ కర్తవ్యాన్ని విస్మరించుటయేగాక పారిశుద్ధ్యానికి కావలసిన లారీలు లేవని, సిబ్బందిలేదని తప్పించుకోచూడటము హాస్యాస్పదము. ప్రజలకు కనీస సౌకర్యములు కల్పించవలసిన కనీస బాధ్యత పురపాలకులపై ఉంటుంది. అందుకొరకే వారిని తమ ప్రతినిధులుగా ప్రజలు ఎన్నుకొన్నారు. అంతేకాని పరిపాలనలో పరాయిష్టముగా ఉండటానికి కారణాలు చెప్పటము కోసముకాదు అని ఆయన అన్నారు.

విధినిర్వహణపట్ల నిర్లక్ష్యముగా ఉండటమువలన పురపాలక సంఘమునకు రావలసిన ఎంతో ఆదాయము రాకుండా పోతున్నది. ఉదాహరణకు గత సంవత్సరమే నీటి అమ్మకము రేటును హెచ్చిస్తూ పురపాలక సంఘం తీర్మానించినా ఏర్పాటు అసమగ్ర కారణాన్ని పురస్కరించుకొని అమలు పరచనందున మున్సిపాలిటీకి 1.50 లక్షల నష్టము ఏర్పడింది అనికూడ చెప్పారు.

ఈ నిర్లక్ష్యము అవసర విషయాలలోను, అనవసర విషయాలలోను కూడ సమానముగానే ఉన్నదనటంలో యెంతమాత్రము అతిశయోక్తి లేదని, కొన్ని కొన్ని సమయాలలో సహజ న్యాయానికి కూడా విరుద్ధముగ వ్యవహారము సాగుతున్నదని చెప్పారు.

గత సంవత్సరము ఆగస్టు 15కే వరంగల్‌కు సమగ్ర నీటి సరఫరా పథకము అమలుకు రావాలని మంత్రి ఆదేశించిన విషయము వరంగల్‌లో పౌరులు మరచియుందురు. కానిమంత్రి ఆదేశాన్ని ఎంతవరకు పాటించారు? ధర్మసాగరము చెరువు ఒక పెద్ద సమస్యను సృష్టించారు. అసలు సమస్యను పరిష్కరించక పోగా కొత్త వానిని సృష్టించి ఆటంకాలు కూడా కల్పించి సత్వరము కొనసాగకుండ చేశారు. ప్రజలు మంచి నీటికి తహతహ లాడుతుంటే ఏవో తగాదా అన్నదని జాగ్యము చేయటము-ప్రజలకు ప్రాణప్రదమైన నీటి సమస్యతో చెలగాట మాడటమే అవుతుంది, ఈ వైఖరి సహజన్యాయానికి పూర్తిగా విరుద్ధమైనదని" శ్రీ సత్యనారాయణగారు అన్నారు.

నీటి ఎద్దడి సమస్య ఇంత తీవ్రముగా నుండగా. లోగడ సూపరింటెండెంటు ఇంజనీరు పురపాలక సంస్థ సభ్యులలో కొత్త పైపు కనెక్షన్ ఇవ్వరాదని నిర్ణయము చేశారు.

ఈ నిర్ణయము అమలులో బహు విచిత్రముగా మారింది.

జూన్ 1నుండి అమలుకు రావలసిన ఆదాయిపన్ను కొరకు కావలసిన సిబ్బందిని రిక్రూట్ చేయటము కాలేదు. గత సంవత్సరపు రికార్డు మొంటు పన్ను అమలుకు రానందున రద్దయిపోయింది. కాగా, ఈ స్వల్ప కాలములో ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీవారికి హెచ్చరించుటము, సిబ్బందిని ఎన్నుకోవటము వగైరా పనులు అమలుకు ఎట్లావస్తాయో, దీనికి ఎవరు బాధ్యులో అర్థముకావడము లేదు.

ప్రత్యేక ఆస్తిపన్ను హెచ్చింపుచేయటానికి వాల్యుయేషన్ అధికారుకు అధికారము ఉన్నదనుకున్నా సాధారణ నీటిపన్నును కూడా హెచ్చింపుచేస్తూ, నోటీసులు పరూల్సు ప్రకారముపంపారో కూడ తెలియడములేదన్నారు ఆయన.

నీటి సౌకర్యముకూడ ఏమాత్రం లేదు. మొత్తము నగరములో నీటి కొళాయిలవద్ద గజములోతు గుంటలు తీయబడినా నీరు లభ్యము కావటము లేదు. ఈ విషయంలో జిల్లా కలెక్టరు యేమాత్రం శ్రద్ధవహించటములేనట్లు తెల్పబడుతున్నది.

భువనగిరి సమితి ఉపాధ్యాయ సంఘం

అడ్‌హాక్ కమిటీ యేర్పాటు

భువనగిరి, మే 18

ఇటీవలజరిగిన భువనగిరి సమితి ఉపాధ్యాయసంఘ సర్వసభ్య సమావేశమున సమితిసంఘమును భువనగిరి పట్టణ ఉపాధ్యాయ సంఘము, గ్రామీణ ఉపాధ్యాయ సంఘములుగా విభజించుటకు రాష్ట్ర సంఘ ఆదేశమైనది. పట్టణ గ్రామీణ సంఘమునకు ఎన్నికలజరుగక పాతవారినే నిర్ణయించడం జరిగినది. కాని గ్రామీణప్రాంతమునకు అడ్‌హాక్ కమిటీ ఏర్పాటుగావింపబడినది.

నూతనముగా సమితి గ్రామీణ మునకు ఎన్నుకొనబడిన అడ్‌హాక్ కమిటీ సభ్యుల పేర్లు యివి:

సర్వశ్రీ:-పి.మల్లారెడ్డి అధ్యక్షులు (సమితి భువనగిరి), ఆర్.మోహన్ రెడ్డి (ఉపాధ్యక్షులు), యస్. సత్యనారాయణ-కార్యదర్శి, డి. రామస్వామి స.కార్యదర్శి, ఎస్. వెంకటాద్రి-కోశాధిపతి- వి.నర్సింగ్‌రావు- ఆర్గనైజింగ్ కార్యదర్శి.

వీరేకాక ప్రాతీయముగా కార్యవర్గసభ్యులు: శ్రీ జయరాములు, శ్రీ చందర్ నారాయణ, శ్రీ ఎ.నారాయణ్ రెడ్డి, శ్రీ వి.జనార్దన్, శ్రీ ఎం.మల్లయ్య శ్రీ టి.రాములు, కేంద్రపాఠశాల ప్రధానోపాధ్యాయులందరు కలరు.

భువనగిరిలో గడ్డివాముల దగ్ధం

భువనగిరి, మే 18

భువనగిరి కాపురస్తులాలు గొల్ల మాణిక్యమ్మ అధీనములోని భూమిని లక్ష్మీనర్సయ్య రైతు సేద్యముచేయుచున్నాడని అతనివద్ద గడ్డివాము, ఒకటి కొప్పవాము, తుంగవాము. ఎండ్ల కొట్టము వున్నాయని స్థానికముస్లిం పొరుని కుమారుల బావివద్ద ఎరులేని సమయముచూచి పశువుల కొట్టమునకు, గడ్డి కొప్పు, తుంగవాములను యిటీవల తగలబెట్టి పారిపోయినారని తెలుస్తున్నది. ప్రజలువచ్చి అగ్నినివల్లార్చ ప్రయత్నించారు. కాని ప్రయోజనములేకపోయినది. వెంటనే ఆ రైతు స్థానికపోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగారికి తెలుపుకొన్నప్పటికి ఎలాంటి చర్యతీసుకోకపోవటం చాలా సోచనీయముగా వున్నది.

(మా. వి.)

3 లక్షల మంది స్వచ్ఛంద పుస్తక విక్రేతలు

మాస్కో, మే 18

సోవియట్ దేశంలో మూడు లక్షల మంది స్వచ్ఛంద పుస్తక విక్రేతలు నవలా సాహిత్యాన్ని, వైజ్ఞానిక, రాజకీయ సాహిత్యాన్ని వ్యాప్తిచేయడములో పాల్గొంటున్నారు.

వీరంతా కార్మికులు, ఇంజనీర్లు, ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు తదితరులూరు.

స్వచ్ఛందంగా పనిచేసే 4000 పుస్తకాల దుకాణాలలో అలాంటి వారు చాలమంది పనిచేస్తూ వుంటారు.

పాఠకులే దుకాణాలలో సహాయకులుగానూ, డైరెక్టర్లుగానూ పనిచేస్తారు.

ప్రభుత్వం వారి కృషికి తప్పకుండా తోడ్పడుతుందని సోవియట్ సాంస్కృతిక మంత్రిణి ఎకతెరినా ఫుర్సేవా ఈసభలో పాల్గొనియున్నారు. ఇదిప్రయోజనకరమూ, ఉదాత్తమూ అయినకృషి అని ఆమె అన్నారు.



హైద్రాబాద్-ఎ

సోమవారం మే 20

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తి సుక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 ఇందిరామణి, 8-00 అం-వా, 8-15 దేశభక్తి పాటలు, 8-30 బసవరాజ్ రాజగురు; ఖయాల్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము విజయవాడనుండి రిలే, 1-00 బసవరాజ్ రాజగురు: ఖయాల్ 1-30 లలిత సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 విజయవింటి కదంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 ఖ్వాలీగీత్, 7-30 హైద్రాబాద్ బి వలె, 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 కాపయ్య సేనాని నాటిక విజయవాడ నుండి రిలే, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, జనగమన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలో సై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన ఇందిరామణి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీత కచేరి. విజయవాడనుండి రిలే, 8-55 హైద్రాబాదు ఎ వలె, 9-15 (ఢిల్లీనుండి రిలే), 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (హైద్రాబాదు నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 చతురంగం, కదంబ కార్యక్రమము, 7-30 నేతి శ్రీరామశర్మ, 8-00 అం-వా, 8-15 హైదరాబాద్ వలె, 8-30 హైదరాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 నేతి శ్రీరామశర్మ, 1-30 భారతదేశం: సైనాభూతము పూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మన్నార్‌గుడి, కె. సావిత్రిఅమ్మాళ్: గోటువాద్యం: డడమూడి రామమోహన్‌రావు: మృదంగం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీనుండి రిలే, 9-30 కాపయ్య సేనాని నాటిక, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

భద్రతామండలి ఉపకార్యదర్శి లాఫ్‌తి కాలధర్మం

న్యూయార్క్, మే 18

భద్రతామండలి వ్యవహారాల తాత్కాలిక ఉపకార్యదర్శి బమన్ లాఫ్‌తి హృద్రోగానికి గురిఅయి, సెక్రెటేరియట్ భవనంలో పరమపదించారు. ఈయన వయస్సు 54 సంవత్సరాలు ఇక్కడఐక్యఅరబ్‌రిపబ్లికుమాజీ ప్రధానప్రతినిధిగా పనిచేశారు. ఇటీవలే భద్రతామండలి పదవినీ వీరు స్వీకరించారు. ఇంతకుపూర్వం ఈపదవిని నిర్వహించిన సోవియట్ అధికారి కూడా హృద్రోగంతో మరణించారు.

1961లో ఉథాంట్ సమితి కార్యదర్శిగా నియామకం అయిన వెంటనే లాఫ్‌తి పదవిని స్వీకరించారు. రాజకీయ వ్యవహారాలలో ఇతనినీ ప్రధాన సలహాదారుగా ఉథాంట్ పేర్కొన్నారు.

రాష్ట్ర హరిజన, గిరిజన సంఘాల సమావేశం

హైద్రాబాద్, మే 18

ఆంధ్రప్రదేశ్ హరిజన, గిరిజన తదితర వెనుకబడిన సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం ఈ నెల 25న సాయంత్రము 5 గంటలకు హైదరాబాదులో గాంధీ భవనములో సంఘ అధ్యక్షులు శ్రీ వేముల కూర్మయ్య అధ్యక్షతన జరుగును.

కాశ్మీర్ చర్చల వైఫల్యము 'ఆశించిందే'

పాక్‌లోని అమెరికా రాయబారి వ్యాఖ్య

కరాచీ, మే 18

కాశ్మీర్ చర్చలు "ఆశించినట్లే" విఫలమైనాయని పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి మక్‌నాగీ నిన్న రావల్పిండిలో వ్యాఖ్యానించారు.

ఈ వివాదంలో మధ్యవర్తిత్వం అవకాశముగురించి విలేఖరులు ప్రశ్నించగా ఆయన అది ఉభయ దేశాలు తేల్చుకోవలసిన విషయమని అన్నారు.

కవాడిగూడా రెడ్ అండ్ వైట్ క్లబ్ నూతన కార్యవర్గం

సికింద్రాబాదు, మే 18

కవాడిగూడాలోని రెడ్ అండ్ వైట్ క్లబ్ నూతన కార్యవర్గానికి యీ క్రింది వారు ఎన్నికైనారు: అధ్యక్షు ఉపాధ్యక్షులు డా॥కె.అనంతాచార్య, శ్రీ శంకర్‌రావు సింగూరి, కార్యదర్శి శ్రీ ఆర్.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. సత్యనారాయణ, కోశాధికారి శ్రీ కె.శేఖర్ రావు, సంయుక్త కోశాధికారి శ్రీ పి. బాలయ్యగౌడ్, క్రీడలకార్యదర్శి శ్రీ ఎ. వెంకటేశం, భాండాగారి శ్రీ పి. బాలయ్య.

12 వ సంయుక్త వారం

తాజ్‌మహల్ అమరగాథను చిత్రించిన మహత్తర చిత్రం.

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్

(ఈస్ట్‌మన్ కలర్)



ప్రభాత్ హైద్రాబాద్ | అలంకార్ సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

మరియు స్టేట్—బారాగాబాద్

—విజయ రిలీజ్.

వివాహములకు నూతన స్టాక్

బనారస్ చీరెలు, ఫ్యాన్సీ దుస్తులు, బుష్‌షర్టింగ్, నాణ్యమైన వస్త్రము- సరసమైన ధరలు

హన్సరాజ్ మంగీలాల్

క్లాత్ మర్చంట్

A. A. పత్తర్‌గట్టి, ఫోన్: 48671, హైదరాబాద్

12 వ సంయుక్త వారం

అన్నపూర్ణా వారి:

చదువుకున్న అమ్మాయిలు

నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఏ.

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

దీపక్ హైద్రాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.

అంజలి సికింద్రాబాద్ ఆటలు: 2-30, 6-15, 9-30.

—నవయుగ.

4 వ సంయుక్త వారం

సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు.

సాగర్ హైద్రాబాద్ | ప్యారడైజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మీ- వరంగల్ | ప్రభాత్- ఖమ్మంమెట్టు

—వాణీ రిలీజ్.

తనకంటే వయస్సులో చాలా పెద్దఅయిన వ్యక్తికి యిచ్చి వివాహం చేయబడిన బాలికయొక్క హృదయ విదారకమైన గాథా చిత్రం.

అనుపమ ఫిల్మ్స్:

ఈడూ జోడూ

(తెలుగు)

నిర్మాత, దర్శకుడు: బి.లక్. సంగీతం: పెండ్యాల.

తా: ఒగ్గయ్య, జమున, గుమ్మడి, పద్మనాభం, పద్మ, కె.విజయ, శర్మ, అల్లు రామలింగయ్య, సూర్యకాంతం, హేమలత, మాలతి, రమణారెడ్డి, లక్ష్మీకాంతమ్మ.

* నూతన తార మణిమాల.

కమల్- హైద్రాబాద్

నేడు 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30.

రాజేశ్వర్- సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు శ్రీరామా-వరంగల్ శ్రీప్రభాత్-నిజామాబాద్

—పూర్ణా విడుదల.

మార్కెట్ వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్ గంజ్ అండ్ కమీషన్ ఏజంటు ఫోన్ నెం. 41412 42262)

హైదరాబాద్, మే 17

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు	
పాలకులు బియ్యం	52-00 53-50
గుజ్జలు	54-00 56-00
నెం 19 నెంబర్లు	50-00 56-00
దొడ్డు బియ్యం	47-00 51-50
బసంగి	49-00 51-00
హాసకరాంలు	52-00 56-00
బంగారు తీగెలు	64-00 66-00
గొల్లెలు బియ్యం	43-00 48-00
24 నెంబర్లు	61-00 62-00
ఎస్. కె. కె. బియ్యం	60-00 66-00
కొత్తసాంబర్లు	59-00 60-00
పాతసాంబర్లు	64-00 76-00
కుసుమ బియ్యం	59-00 60-00
పచ్చజొన్నలు	32-00 36-00
చప్పిజొన్నలు	29-00 34-00
తెల్లజొన్నలు	42-00 48-00
పసుపు	145-00 148-00
కందులు పెదవి	60-00 62-00
కందులు చిన్నవి	56-00 57-00
మినుములు	68-00 70-00
సెనగలు	44-50 45-50
పెసలు	44-00 50-00
ఉలవలు	29-00 32-00
బెల్లం	75-00 87-00
మిరపకాయలు	180-00 280-00
చింతపండు	45-00 68-00
ఉల్లిగడ్డ	12-00 16-50
వెల్లిగడ్డ	60-00 85-00
తెల్లనువ్వులు	90-00 103-00
ఆముదాలు	56-00 57-00
ధనియాలు	72-00 82-00
కుసుమలు	48-00 48-50
ఇలాతిపల్కు పెద్దది	99-00 100-00
ఇలాతిపల్కు సన్నం	18
బన్సి గోధుమలు	58-00 67-00
కర్‌బతి గోధుమలు	50-00 57-00
కంది పప్పు పెద్దది	80-00 82-00
కంది పప్పు చిన్నది	75-00 00-00
సెనగ పప్పు	55-00 00-00
మినుప పప్పు	100-00 102-00
పెసరపప్పు	68-00 70-00
ఉల్కూనూనె 10 కిలో	18-15 18-50
కల్నిపిండి	26-00 00-00
అనుములు	34-00 00-00

వివిధరకములలో

ఆహ్లాదకరమైన ఐస్‌క్రీం

శాపయ్

యొక్క ప్రత్యేకత

రెస్టారెంట్ & బార్

సరసమైన ధరలకు లిక్కర్ లభించును.

ప్రశాంతమైన ప్రదేశంలో

లంచి & డిన్నర్ ఏర్పాట్లు గలవు

గన్‌ఫౌండ్రి, ఫోన్: 35623. హైదరాబాద్. (SABA)

భరణీ పిక్చర్స్

చలనచిత్రోత్సవం

రాహత్ మహల్

ముషీరాబాదు, హైదరాబాదు

ఆటలు: 2-30, 6-00, 9-30.

అనేక ఆకర్షణీయ పాత్రలలో మీ అభిమాననటి "భానుమతి" ని చూచుటకు సదవకాశం.

నేడు

బాటసారి



పరుడు కావాలి (రేపు) 20-5-63

చింతామణి 21-5-63

విప్రనారాయణ 22, 23-5-63

జాతీయ రక్షణ నిధికి మీ విరాళ మివ్వండి.

— నవయుగ.

కమ్యూనిస్టు దేశాలలో

(3 వ పేజి తరువాయి)

విషయంలో రష్యావారికి ఆసక్తి తగ్గింది. అంతకుముందు చైనా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఆధారభూతమైంది రష్యా ఆర్థిక సహాయమేనన్న విషయం జగద్విదితం. గత కొద్ది సంవత్సరాలలో రష్యా సహాయం క్రమంగా తగ్గడమే కాకుండా రష్యా మంచి పుచ్చుకున్న పాత అప్పులు తీర్చే విషయంలో ఒత్తిడి పెర్పడిందని చైనా గుర్తించవలసి వచ్చింది.

చైనాకు రష్యా ఆర్థికసహాయం రెండు రకాలుగా జరిగింది. మామూలు దీర్ఘకాలిక ఋణాలు, స్వల్పకాలిక ఋణాల ద్వారా ఈ సహాయం జరిగింది. దీర్ఘకాలిక ఋణాలకు సంబంధించి 1949-61 సంవత్సరాలమధ్య రష్యా, చైనాల మధ్య రెండు ఆర్థిక ఋణ ఒప్పందాలుకుదిరాయి, వీటి మూలముగా రష్యా రూ. 213 కోట్లు విలువ చేసే సాధన సామగ్రులు, ఇతర సరుకులు చైనాకు ఎగుమతి చేయవలసివచ్చింది. ఇంతే కాకుండా రష్యా తనవు అమ్మగల సరుకుల విలువను మించి ఏళ్ళతరబడి ఎంతో సరుకు ఎగుమతి చేయడం ద్వారా చైనాకు సహాయం చేసింది. ఉదాహరణకు-1950-1955 సంవత్సరాల మధ్యకాలంలో చైనానుంచి కొన్న సరుకుల విలువను మించి రష్యా దేశం సుమారు రూ. 500 కోట్ల విలువమేరకు సరుకులు చైనాకు ఎగుమతి చేసింది.

రష్యా నుంచి తీసుకొన్న ఈ అప్పులు చైనా 1956 నుంచి తీర్చవలసిఉన్నది. 1956-61 సంవత్సరాల మధ్యకాలంలో చైనా గా, 410 కోట్లు విలువచేసే సరుకులు రష్యాకు ఎగుమతి చేయవలసి ఉంది. అప్పటికే చైనాలో సరుకులకు, ఆహార పదార్థాలు మొదలైన వాటికి కొరత ఏర్పడింది. ఈసమయంలో రష్యాకు అంత పెద్ద మొత్తాలలో సరుకులు ఎగుమతి చేయవలసి రావడం చైనాకు ఎంతో భారంగా కన్పించింది.

ఇంతకంటె ఎక్కువగా సైద్ధాంతికాలు కలిగించిన విషయం మరొకటి ఉంది. తనవిషయంలో రష్యా సహాయం క్రమంగా తగ్గిస్తోన్న సమయంలో ఆఫ్రికా, ఆసియా దేశాలలో అవలంబించిన విధానం అవలంబించిన దేశాలకు-అందులో ముఖ్యముగా భారత దేశానికి కమ్యూనిస్టు దేశాలనుంచి చెప్పుకోదగినంత సహాయం అందుతోంది. ఉదాహరణకు ఒక్క భారతదేశానికే 1962 సంవత్సరాంతం వరకు రూ. 363 కోట్ల విలువమేరకు సహాయంచేయడానికి రష్యా అంగీకరించింది. భారతదేశం విషయంలో అమెరికా సహాయం తర్వాత పేర్కొనదగింది రష్యా సహాయమే, రష్యాయే కాకుండా జెకోస్లోవేకియా, పోలెండు, రుమేనియావంటి ఇతర కమ్యూనిస్టు దేశాలుకూడా భారత దేశానికి దాదాపు రూ. 50 కోట్ల మేరకు ఆర్థిక సహాయం అందచేశాయి. సరిహద్దు విషయమై చైనా-ఇండియాల వివాదంతీవ్రమై బయటి ప్రపంచానికి తెలిసిన తర్వాతనే భారత దేశానికి కమ్యూనిస్టు దేశాలు ఆర్థిక సహాయం చెయ్యడానికి వాగ్దానం చేసిన విషయం పెకింగ్‌రూడా గుర్తించి ఉంటుంది.

అందువల్లనే పీపుల్స్ డైలీ పత్రిక తన సంపాదకీయములో రష్యాను తీవ్రముగా విమర్శిస్తూ కమ్యూనిస్టు దేశాలు నెహ్రూ ప్రభుత్వ చైనా వ్యతిరేక విధానానికి రాజకీయ మద్దతు ఇస్తున్నాయనీ, నెహ్రూ ప్రభుత్వానికి యుద్ధసామగ్రిలు సరఫరా చేస్తున్నాయనీ ప్రచారము మొదలుపెట్టింది.

కమ్యూనిస్టు దేశాలలో చైనా వాణిజ్యము తగ్గడం, రష్యా ఆర్థిక సహాయము క్రమంగా సన్నగిల్లిపోవడం మూలముగా చైనాలో కలిగిన ఫలితాలేమిటి? ఈ రెండు కారణాల మూలముగానే చైనా పాలకులు అత్యవసర వస్తువుల విషయములో ప్రజలను మరింత ఇబ్బందుల పాలు చెయ్యవలసి వచ్చింది.

ఉదాహరణకు వస్త్రాల సరఫరా విషయము తీసుకొందాము. ఇటీవల లండన్ చైనాన్షియల్ టైమ్స్ పత్రిక చైనాలో ప్రజలకి నెలకి 1 న్నర గజాల వస్త్రము మాత్రమే కేటాయించ బడుతోందని వ్రాసింది. ఒకసూటుకుచాలిన గుడ్డ సంపాదించాలంటే అక్కడ వాళ్ళకు సంవత్సరాల తరబడి ఎదురు చూడవలసి ఉంటుందన్నమాట. చైనా పాలకులు ఒకవైపు ప్రజల వస్త్రాల కొరతను విపరీతమయినా దగ్గిస్తూ మరొకవైపు ఆఫ్రికా, ఆసియా దేశాలకు వస్త్రాల ఎగుమతి విషయములో భారత దేశముతో పోటీ పడుతున్నారని కూడా ఆ పత్రిక వ్రాసింది.

గ్రామాలలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి

సహకార రంగం పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, మే 18

గ్రామీణ ప్రాంతాలలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం సహకార రంగాన్ని నిర్మించడం. ఈనాడు మన జాతీయ విధానాల ప్రధాన లక్ష్యాలలో ఒకటి. ఉన్న సహకార సంఘాలనుపునర్వ్యవస్థీకరించడం, పాతవాటిని పునరుద్ధరించడం, కొత్తవి ఏర్పాటు చెయ్యడం—వీటికోసం కేంద్ర ప్రభుత్వపు సమాజాభివృద్ధి సహకార వ్యవహారాల సంప్రత్యేక శాఖ విస్తృతమైన ఒక కార్యక్రమాన్ని రూపొందించింది.

దేశంలో ప్రస్తుతం రెండు లక్షల పన్నెండు వేల వ్యవసాయ పరపతి సంఘాలు పనిచేస్తున్నాయి. వీటిలో సభ్యులసంఖ్య కోటి ఎనభై లక్షలు. మూడో ప్రణాళిక ఆఖరయ్యేసరికి ఈ సంఘాల సంఖ్య రెండు లక్షల 40 వేలకి, సభ్యత్వ సంఖ్య మూడు కోట్ల 70 లక్షలకి పెరుగుతుంది. ఇవిగాక గ్రామస్థాయిలోనూ, ప్రాంతీయస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలలోనూ, విక్రయ సంఘాలు, సేద్యసంఘాలు, కేంద్రబ్యాంకులు, ఎపెక్సుబ్యాంకులు, భూమితనఖా బ్యాంకులు మొదలైనవి ఎన్నో ఉన్నాయి.

సహకారోద్యమ ఫలితాలంటే, సహకార సంఘాల యాజమాన్యం సమర్థంగా నిర్వహించబడాలి. సమర్థమైన నిర్వహణ కార్యకర్తలు, ఉద్యోగులు,సభ్యులపైన ఆధారపడిఉంటుంది.

ఇంతవరకూ సహకారశాఖల సిబ్బందికి శిక్షణయిచ్చే బాధ్యత 1953 లో కేంద్రప్రభుత్వమూ, రిజర్వు బ్యాంకూ కలిసి ఏర్పాటుచేసిన సహకార శిక్షణ సంఘంపైన ఉంటూ వచ్చింది. కాని క్రిందటేడు జూలైనుంచి జాతీయ సహకార సంస్థల సంఘం ఏర్పాటు చేసిన సహకార శిక్షణ సంఘం ఈ బాధ్యతను తీసుకుంది. ఈ సంఘం శిక్షణ కర్తవ్యాన్ని నిర్వహించడమేకాక, సహకారం గురించి పరిశోధన సాగించడానికి కూడా ఒకసంస్థను నెలకొల్పుతుంది. ఇంకా సహకార శిక్షణగురించీ, పరిశోధనలగురించీ కేంద్రప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది. శిక్షణకార్యక్రమాలన్నిటికీ అయ్యే ఖర్చు కేంద్రప్రభుత్వమే భరిస్తుంది.

పూనా,మద్రాసు,భావనగర్,గోపాలపూర్‌లలో సహకార శిక్షణ కేంద్రాలను ఆయా రాష్ట్రాల సహకార సంస్థల సంఘాలకు అప్పగించారు. మిగతా రాష్ట్రాలు స్థాయి సంఘాలను కేంద్ర సంఘమే స్వయంగా నడపుతోంది. మహారాష్ట్ర, గుజరాత్, మద్రాసు, అస్సాం, ఒరిస్సా, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలోని చిన్న చిన్న శిక్షణ కేంద్రాలను కూడా రాష్ట్రాల సహకార సంస్థల సంఘాలకుఅప్పగించారు. మిగతా రాష్ట్రాలలో రాష్ట్రీయ సంఘాలకు అప్పగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందనిరాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

పూనాలో జాతీయసహకారవిద్యా కళాశాల పరిశోధనా సంస్థ ఒకటి ఏర్పాటు అయింది. ఇక్కడ సీనియర్ ఉద్యోగులకు ఉన్నత శిక్షణ, సహకార మార్కెటింగ్ వ్యవహారాలలోప్రత్యేక శిక్షణ ఇస్తారు. ఈ సంస్థకి అనధికారులైన సహకారోద్యమ నాయకులతో ఒక సలహా సంఘం ఏర్పాటయింది.

సహకార విద్యలో అయిదు రకాల శిక్షణ ఏర్పాటయింది. పూనాలో సీనియర్ ఉద్యోగులకి ప్రత్యేక శిక్షణ, మధ్యతరగతి ఉద్యోగులకు పదమూడు కేంద్రాలలో మామూలు శిక్షణ, పూనా, మద్రాసు, ఇండోర్, మీరట్‌లలో సహకార విక్రయాల గురించి ప్రత్యేకశిక్షణ; మద్రాసు, భావనగర్‌లలో తనఖా బ్యాంకుల పని గురించి ప్రత్యేక శిక్షణ-కొనుగోలుదార్ల సహకార సంఘాలు, భూమి తనఖా బ్యాంకుల పని, ఆడిట్ మొదలయిన భిన్న తరహాల సహకార కర్తవ్యాల గురించి తాత్కాలిక కేంద్రాలలో శిక్షణకి ఏర్పాటయింది. పారిశ్రామిక సహకార సంఘాలకోసం రెండుసార్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది.

క్రిందటేడు ఆఖరిదాకా అన్ని రకాలూ కలిపి మొత్తం 40 వేల మందికి పైగా శిక్షణ పొందారు. 1961-62 లో కేంద్ర ప్రభుత్వం సహకార విద్య, శిక్షణలకోసం 50 లక్షల రూపాయలు ఖర్చుపెట్టింది.

సమాజాభివృద్ధి,—సహకార విషయాల కేంద్ర మంత్రిత్వశాఖ కోరిన మీద టు, విశ్వవిద్యాలయాలవారికి వ్యవసాయ వాణిజ్య విద్యలలో సహకార విద్యనికూడా ఐచ్ఛిక విషయంగా (ఆప్షనల్) బోధించవలసిందని విశ్వవిద్యాలయాల గ్రాంట్లు ఇచ్చే సంఘం సలహాఇచ్చింది. గ్రాడ్యుయేట్ కోర్సులలోనేగాక, డిప్లొమా కోర్సులు కూడా విడిగా రెండేసి ఏళ్ళచొప్పున ఏర్పాటుచెయ్యాలని సలహాయిచ్చారు. బరోడా, ఆంధ్ర విశ్వవిద్యాలయాలలో అప్పుడే సహకార విద్య లో డిప్లొమా కోర్సు, ఎమ్. ఏ. కోర్సు ప్రవేశపెట్టారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు పెట్టారు. దీనికయ్యే ఖర్చులో సగం భరిస్తామని గ్రాంట్ల సంఘం మాట యిచ్చింది కూడా.

ఇక స్కూళ్లలో సహకారం గురించిన విద్య ప్రవేశపెట్టడ కోసం రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, మద్రాసు, మైసూరు, పంజాబు, రాజస్థాన్‌ల ఉన్నత పాఠశాలల్లో సాంఘిక శాస్త్రంలో సహకారం గురించి ఒక ప్రశ్నా పత్రం విధిగా ఉండేలా ఏర్పాటయింది. ఒరిస్సా, కేరళ, అస్సాం రాష్ట్రాలలో ఉన్నత పాఠశాలల్లో సహకారం గురించి విద్యాబోధన ప్రారంభమయింది.

కూపర్ కుఇళ్లు, వాడలూ చక్కగా కనిపించినప్పట

కీర్‌పార్క్, మే 18

తన 22 ప్రదక్షిణాల అంతరిక్ష యాత్రా సమయంలో ఇళ్ళను, రోడ్లనూగూడా స్పష్టంగా చూడగలిగినట్లు రోదసీయాత్రికుడు గార్డెన్ కూపర్ నిన్న తెలియజేశారు.

భూమికుండి 160 మైళ్ళ ఎత్తులో రోదసీనౌక క్రిందుగా మానవ హిమాలయా పర్వతాన్ని దర్శించ గలిగానని తనయాత్రలోని మరపురాని దృశ్యాలలో ఇదొకటిఅని ఆయన వర్ణించారు. 34 గంటల భూప్రదక్షిణంలోనూ ఆయన బరువు ఏడు పౌనులు తగ్గిందని ఆయన క్రిందికి దిగిన తర్వాత పరీక్షించిన డాక్టర్లు చెప్పారు.

ప్రథమ ఆంధ్రప్రదేశ్ రాజకీయ బాధితుల సభల ఆహ్వాన సంఘసమావేశం

గుంటూరు, మే 18

ప్రథమ ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ బాధితుల మహాసభల ఆహ్వాన సంఘ కార్యవర్గ సమావేశంలో యీ నెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్థానిక హిందూ కాలేజీలో జరుగుతుంది. శ్రీ బి. వి. పున్నయ్యశాస్త్రి సమావేశానికి అధ్యక్షత వహిస్తారని ఆహ్వాన సంఘ కార్యదర్శి వడ్రపల్లి కృష్ణమూర్తి తెలుపుతున్నారు.

విజయుడై వచ్చిన భర్తను కలుసుకోడానికి కూపర్ సతి పయనం

హ్యూస్టన్, మే 18

అంతరిక్షంలో విజయవంతంగా పయనించి దిగి వచ్చిన వ్యోమగామి కూపర్‌ని కలుసుకొనటానికి భార్య ట్రూడీ, కుమార్తెలు కమల (14), జనిత (13) విమానంలో శుక్రవారం హ్యూస్టన్‌లూలూకి విమానంలో బయలుదేరి వెళ్తున్నారు. ఇట్టి కలయికవారికి అనంత ఆనందం కిగ్గిస్తుందనడంలో అత్యుక్తి లేదు. మేజరు కూపర్ రోదసీలో పయనిస్తున్నప్పుడు వారు ముగ్గురూ స్వగృహంలో గడిపారు.

హ్యూస్టన్‌లూలూ పత్రిక సంపాదకుడు ఒకరు కూపర్ సతికి బహుమానముగా మూడు మాలలను గురువారం నాడు పంపించారు. కూపర్ వివాహం అయిన దీ. హ్యూస్టన్‌లూలూలోనే.

బుధవారం వ్యోమయాత్రి ప్రారంభమైన సమయంలో ఈ కుటుంబం కాండ్రిచెస్ మాత్రమే తీసుకుంటూ గడిపారు. గురువారంనాడు ఉదయం వారందరికీ చిన్నపిల్ల జనిత కమ్మని భోజనం తయారు చేసింది.

టెలివిజన్ ప్రసారం ద్వారా కూపర్ వ్యోమయాత్రను అనుక్షణము పరిశీలించటంతోపాటు, పార్టు వేవ్ రేడియోలో ఆయన మాటలు వింటూ వచ్చారు.

మిస్సో దేవి సమీపాన మేజరు కూపర్ భూమిమీద దిగిన తర్వాత అమెరికన్ విమాన వాహక నౌక కేర్ సార్టుమీద 48 గంటలసేపు ఉంటారు.

ఈ లోపుగాఆ నౌకహ్యూస్టన్‌లూలూ చేరుకొంటుంది.

ఆ నౌకలో ఆయనకు వైద్య పరీక్షలు జరుగుతున్నవి. శాస్త్రజ్ఞులు ఆయనను వ్యోమ యాత్రి విశేషాలు అడిగితెలుసుకొంటున్నారు. మెర్క్యురీ మండలంలో 34 గంటలసేపు 22 సార్లు భూప్రదక్షిణల వల్ల కలిగిన బడలిక పోయేటందుకు ఆ నౌకలోమేజర్ కూపర్ విశ్రాంతి తీసుకొంటారు.

శనివారం మధ్యాహ్నానికి ఆయన హ్యూస్టన్‌లూలూ చేరుకొని భార్యాబిడ్డలను అక్కడ కలుసుకొంటారు.

హ్యూస్టన్‌లూలూలో మేజర్ కూపర్ కొన్ని గంటలు ఉంటారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆయన నగరంలో కొన్ని సంవత్సరాలు ఉన్నారు ఆ నగరంలో ఆయనకు గౌరవసమ్మానాలు జరుగుతవి.

ఆయన హవాయి యూనివర్సిటీలో చదువుతున్నప్పుడు తాను వివాహమాడిన ట్రూడీని మొట్టమొదటగా కలుసుకొన్నదిక్కడనే.

కూపర్ కుటుంబ సమేతగా విమానంలో శనివారం రాత్రి బయలుదేరి ఆదివారం ఉదయానికి కేప్ కెనావెరల్ ఫ్లారిడా) చేరుకొంటారు.

స్టేట్ లైబ్రరీలోని ప్రాచీన లిఖిత గ్రంథాలు

ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ చే పరిశీలన

హైదరాబాద్, మే 18

భారత ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ నేడు ఉదయం నగరంలోని ఆసఫియా స్టేట్ లైబ్రరీని సందర్శించారు. లైబ్రరీలోని లిఖిత గ్రంథాల విభాగం ఆయనను మిక్కిలి ఆకర్షించింది. ఈ విభాగంలో అరబ్బీ, పార్శీ, సంస్కృత, తెలుగు, తమిళ భాషలకు చెందిన అతి ప్రాచీన లిఖిత గ్రంథాలు వున్నవి. వీటిలో 1416 లో వ్రాయబడిన దివాన్ హాఫిజ్ అనే వ్రాత ప్రతి అత్యంత ప్రాచీనమైన గ్రంథముగా పేర్కొనబడుచున్నది. కీ. శే. అహ్మద్ షీన్ మహ్మద్‌చే 1027 లో వ్రాయబడ్డ హనాఫీబూరిస్ ప్రుసెన్సు అనే అరబ్బీ గ్రంథంకూడ వీటిలో చేరి వున్నది. 18 × 1 అంగుళాల పైజలగల కాగితపుచుట్టపై సంస్కృతంలో వ్రాయబడ్డ భవద్గీత కూడ వున్నది. ఇది 18 వ శతాబ్దానాటిది. పార్శీ భాషలో రచించబడ్డ రామాయణ గ్రంథంకూడ కలదు. దీనిలో నీలి రంగులతో వేయబడ్డ చిత్రాలు కలవు. ఇది 1729 వ సంవత్సరంలో రచించబడినట్లు చెప్పబడుచున్నది.

ఆయుర్వేద ఔషధ విజ్ఞాన శాస్త్రముపై తెలుగులో వ్రాయబడ్డ తాళపత్ర గ్రంథ, జ్యోతిషంపై తమిళ భాషలోరచించబడ్డ ఉద్గ్రంథం లైబ్రరీలోని లిఖిత గ్రంథ విభాగంలో వున్నవి. ఈ రెండు గ్రంథాలు 15 వ శతాబ్దం నాటివి.

లైబ్రరీలోని లిఖిత గ్రంథ విభాగాన్ని తిలకించినమీదట, ఉపరాష్ట్రపతి యీ గ్రంథాలయానికి చెందిన బాలల గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ పిల్లల గ్రంథాలయానికి రోజూ వందమందికి పైగా బాలలు వచ్చి తమకిష్టమువచ్చిన భాషలలోని వచ్చిన పుస్తకాలను తీసుకొని ప్రత్యేక స్థలాలలో గ్రంథ పఠన సాగించటం కన్పించింది. ఆసఫియా స్టేట్ లైబ్రరీని చూచినతరువాత ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ సాలార్ జంగ్ మ్యూజియమును, జూబ్లీహిల్స్‌లోని సయీదియా లైబ్రరీని సందర్శించి రాజభవన్‌కు వెళ్ళారు.

1962 లో ముడి ఇనుము ఉత్పత్తి అభివృద్ధి

న్యూఢిల్లీ, మే 18

1962 లో ఒకకోటి 31 లక్షల 80 వేల మెట్రిక్ టన్నులు ముడి ఇనుము ఉత్పత్తి అయింది. ఆ క్రిందటి సంవత్సరం ఉత్పత్తి అయిన ఒక కోటి 22 లక్షల 70 వేల మెట్రికు టన్నులతో పోలిస్తే ఈ సంవత్సరం సుమారు 7 శాతం అధికంగా ముడిఇనుము ఉత్పత్తి జరిగింది.

అన్నింటిలోకీ ఒరిస్సా రాష్ట్రంలో ఉత్పత్తి అధికంగా వున్నది. ఈ రాష్ట్రములో 5,400,000 మెట్రికుటన్నులు [దేశం మొత్తం మీద ఉత్పత్తి అయిన దానిలో యిది 40 శాతం వుంది] ఉత్పత్తి అయింది. ఈ విషయములో బీహారు రాష్ట్రం రెండవదిగా వస్తుంది. ఈ రాష్ట్రంలో 3,002,000 మెట్రికు టన్నులు [మొత్తం దేశమంతటా ఉత్పత్తి అయిన దానిలో యిది 23 శాతం వుంది] ఉత్పత్తి చేయబడింది.

దేశంలోవాడకానికై ఒకకోటి 20 వేల మెట్రికు టన్నులు ముడి ఇనుము రవాణా చేయబడింది. ఆక్రిందటి సంవత్సరం ఇందుకై 83 లక్షల 10 వేల మెట్రికు టన్నులు ముడి యినుము మాత్రమే రవాణా చేయబడింది.

ఈ 1962 సంవత్సరంలో 27 లక్షల 50 వేల మెట్రికు టన్నులు ముడి యినుము ఎగుమతికొరకు రైలు మీద సంపజడింది. 1961 లో ఇదుకై 22 లక్షల 20 వేల మెట్రికు టన్నుల ముడి యినుము మాత్రం రవాణా చేయబడింది.

(మొదటిపేజి తరువాయి)

83 మిలియన్ల ఎకరాల భూమిలో 33.6 మిలియన్ టన్నుల బియ్యాన్నే పండిస్తున్నాము. కొన్ని సంవత్సరాలలో ఈ ఉత్పత్తి 40 మిలియన్ టన్నులకు పెంచవచ్చును.

బియ్యంవిషయంలో జపాన్ స్వయం సమృద్ధమైనా అది బర్మా, థాయిలాండ్‌లనుండి బియ్యాన్ని దిగుమతి చేసుకొని ఆ దేశాలు జపాన్ సరుకుల కొనుక్కు నేలాతోడ్పడుతున్నదన్నారు శ్రీ పాటిల్. జపాన్ మన దేశంనుండి ముడిపంచదారను ఎక్కువగా దిగుమతి చేసుకోగలరని వీరు అభిప్రాయపడ్డారు. మన దేశంలో సాలీనా ఉత్పత్తి చేయబడే 250 వేల టన్నుల ముడి చక్కెరలో జపాన్ లక్షటన్నులనుమిగతాదియు సైబెడ్ స్టేట్సు దిగుమతి చేసుకుంటున్నది. సుమారు ముడిచక్కెరను ఇంకా ఉత్పత్తి చేసినా జపాన్ పదిలక్షలటన్నులవరకు దిగుమతి చేసుకోగలదన్నారు శ్రీ పాటిల్.

ఆఖరివారం

గృహస్థి

అత్యద్భుతసాహసోపేతమైన కుటుంబ గాథాచిత్రము

a జెమినీ పిక్చర్

ప్యాలెస్- హైదరాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30

నిర్మాత: ఎస్. ఎస్. వాసన్

దర్శకత్వం: కిషోర్ సాహు

సంభాషణలు: పండిట్ ముకరమ్‌శర్మ

పాటలు: షకీల్ సంగీతం: రవి

మరియు బొరాంగాబాద్, జాల్నా, లాతూర్, గుల్బర్గా, నిజామాబాద్, వరంగల్, నాందేడ్. BAHAR

ఒడలుగగుర్పాటొనరించు అత్యద్భుత సాహస కృత్యములు ఇంద్రజాల ప్రదర్శనలతో ప్రేక్షకుల తన్మయులజేయు చిత్రం ఎన్. ఆర్. బ్రదర్స్ సమర్పించు

టార్జన్ ఔర్ జాదూగర్

తా: నిర్మాత, ఆజాద్, ఇందిర, సుందర్, టున్ టున్, (కోతి) రామ్‌తుందర్.

దర్శకత్వం: ధీరాకాంత్

సంగీతం: సురేష్ అండ్ తల్వార్

త్వరలో మీ అభిమాన థియేటర్లలో విడుదల

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

మొదలు, చివరలు విడువకుండా చప్పట్లు చూడండి

పత్రికలు, ప్రేక్షకులు ఏకగ్రీవంగా పొగడుచున్న చిత్రం

శ్రావ్యమైన పాటలు: పొందికైన నృత్యములు గల

ఉత్తమ కథావస్తువు.

బి. ఆర్. ఫిల్మ్స్.

గుమ్మడి

నిర్మాత అండ్ దర్శకుడు: బి. ఆర్. ఛోప్రా. సంగీతం: రవి.

సంభాషణలు: అక్తర్ — పుల్-ఇమాన్.

తా: అశోక్ కుమార్, మాలాసిన్హా, సునీల్‌దత్, శశికళ, నానాపాల్సికర్.

నిరాశచెందక వెంటనే సీటు రిజర్వు చేసుకోండి.

దిల్‌షాద్ & అజంతా

హైదరాబాద్ సికింద్రాబాదు

నేడు 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30.

రేపటి నుండి ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

ఉచిత ప్రవేశములు లేవు.

మరియు గుల్బర్గా — బీదర్ జాన్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

శ్రవణానందమైన ఖవాలీవిని ఆనందించండి.

హన్నా ఫిల్మ్స్ సమర్పించు

"రుస్తుమ్-ఇ-బాగ్‌దాద్"

తా: ధారాసింగ్, చంద్రశేఖర్, విజయచౌధరి, షకీలాబాను భూపాలి, భగ్ బాన్:

దర్శకత్వం: బి. జె. పాటిల్ సంగీతం: ఎన్. దత్త.

—: ప్రదర్శనలు :—

రాయల్-హైదరాబాద్ నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

మినర్వా-సికింద్రాబాద్ నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—ప్రకాష్ పిక్చర్స్ విడుదల

Edited Printed Published by N. Narothm Reddy M A. for the Golkonda Publications Ltd. at Golkonda rintingpress Hyderabad (A. P.)